




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 150 వెల : 4 గురువారం 15 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు



☛గత పాలకుల తప్పిదాలతో తీరని నష్టం ☛తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కండి
☛జలసౌధలో ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేసిన రేవంత్

/హైదరాబాద్,మే14: గత పాలకుల తప్పిదాల వలన ప్రాజెక్టులు పేకమేడల్లా కూలుతున్నా యని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు కూలుతుందో అర్థం కాని పరిస్థితి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరడం లేదని తెలిపారు. నీళ్లకోసం ఎంత పరితపించామో తెలుసని.. తెలంగాణ ప్రజల అతి పెద్ద సెంటిమెంట్ నీళ్లేనని, యుద్ధ ప్రాతిపదికన ప్రాజె క్టులన్నీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లందిస్తామని చెప్పా రు. జలసౌధలో ఏర్పాటు- చేసిన కొలువుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. 400 మంది ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేశారు. ఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు సంపాదించిన అందరికీ అభినందనలు తెలిపిన సీఎం.. ఈ ఉద్యోగాలు నెల నెలా జీతాలు తీసుకునే ఉద్యోగాలు కావని అన్నారు. ఎంపికైన ఉద్యో గులు తెలంగాణ పునర్నిర్మాణంలో

వివరాలు 2లో



# సీజేఐగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ బీఆర్ గవాయి

/న్యూఢిల్లీ, మే 14: జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి 52వ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ఇవాళ ప్రమాణ స్వీకారం చేయిం చారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోదీ, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ పాల్గొన్నారు. సీజేఐగా బాధ్యతలు స్వీకరించిన తొలి బుద్ధిస్టు, రెండో దళిత వ్యక్తిగా ఆయన రికార్డుకెక్కారు. మహారాష్ట్రలోని అమరావతిలో

వివరాలు 2లో

# నేటి నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

☛12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు
☛పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
☛రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
☛హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్
☛సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం
☛హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు




కాళేశ్వరం, మే14: జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగ నున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ప్రధానంగా ఈ కాలేశ్వరం వద్ద త్రివేణి సంగ మం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహి స్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ

వివరాలు 2లో

# సింధూ జలాల ఒప్పందంపై పునఃపరిశీలించండి

చర్చలకు సిద్ధమని భారత ప్రభుత్వానికి పాక్ లేఖ



/న్యూఢిల్లీ, మే 14:సింధూ నదీ జలాల ఒప్పం దం విషయంలో ఇదివరకు దూకుడుగా వ్యవహరించిన పాకి స్థాన్ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేస్తే ఎదురయ్యే తీవ్ర పరిణామాలను గ్రహించిన ఆ దేశం, ఈ అంశంపై తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని భారత్‌ను అభ్యర్థించింది. సింధూ జలాల విషయంలో తగ్గేది లేదని భారత్ పదేపదే తేల్చి చెప్పడంతో పాకిస్థాన్ తానే వెనక్కి తగ్గింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది. సింధూ నదీ జలాలను భారత్ నిలిపివేస్తే తమ దేశంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ, భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసినట్లు సమాచారం. ఈ సున్నితమైన అంశంపై చర్చలు జరిపేందుకు

వివరాలు 2లో

# ఇళ్ల పేరిట పదేళ్లపాటు ప్రజలను మోసం చేశారు:భట్టి విక్రమార్క



/మధిర,మే14: గత పాల కులు పదేళ్లపాటు ఇళ్ల పేరిట ప్రజలను మోసం చేశారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గం, ఎర్రుపాలెం మండల కేంద్రంలో బుధవారం 50 పడకల

వివరాలు 2లో

# రాష్ట్రపతితో ఆర్మీ ఉన్నతాధికారులు భేటీ



న్యూఢిల్లీ, మే 14: రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ తోపాటు త్రివిధ దళాల అధిపతులు సమావేశమయ్యారు. బుధవారం రాష్ట్రపతి భవన్ లో ద్రౌపది ముర్మును కలిసి, పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు.ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆర్మీ ఉన్నతాధికారులతో ముర్ము సమావేశమైన ఫోటోలను రాష్ట్రపతి వర్గాలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. "డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఎయిర్ స్టాఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి. సింగ్, నావికాదళ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్

వివరాలు 2లో



# లీగల్ పోస్టులను మహిళలకు ఎందుకు ఇవ్వడం లేదు?

- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూటి ప్రశ్న

న్యూఢిల్లీ, మే 14: ఇండియన్ ఆర్మీలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ (లీగల్) బ్రాంచీ పోస్టుల్లో మహిళా అధికారులు తక్కువగా ఉండటంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఆ పోస్టులకు స్త్రీ-పురుష నిష్పత్తి వర్తించదని నిబంధన ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దీనిని ఎందుకు అనుసరించడం లేదని అడిగింది.

వివరాలు 2లో

# పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటమా!?

☛రాహుల్‌జీ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుందా? ☛మిస్ వరల్డ్ పోటీదారుల కోసం మూర?పు చర్య ☛నిరుపేదల గుడిసెలు, షాపులు కూల్చివేయడం ఏంటి?? ☛బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు ☛మీకు బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? ☛200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు ☛కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,మే14: మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా

వివరాలు 2లో

# వరంగల్‌లో అందాల అతివల సందడి

☛సంప్రదాయ చీరకట్టులో బతుకమ్మ ఆడిన మగువలు
☛వరంగల్‌లో చారిత్రక కట్టడాల సందర్శన



వరంగల్,మే14: మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు- వరంగల్‌లో సందడి చేశారు. వివిధ దేశాలకు చెందిన సుందరాంగులు బుధవారం వరంగల్ చేరుకున్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ చేరుకున్న వీరికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ హరిత హోటల్‌లో బస చేసిన వీరు, సంప్రదాయ చీరకట్టులో హోటల్ ముందు బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అని పాటలుపాడుతూ బతుకమ్మ ఆడారు. ప్రపంచ సుందరీమణుల రాకతో వరంగల్ లో కోలాహలం మొదలైంది. హరిత హోటల్ దగ్గర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ,

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## సీజేఐగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ బీఆర్ గవాయి

(మొదటి పేజీ తరువాయి)

1960, నవంబర్ 24వ తేదీన ఆయన జన్మించారు. అంబేద్కర్ సూత్రాలను అవలంబించిన కుటుంబంలో ఆయన జన్మించారు. జస్టిస్ బీఆర్ గవాయి తండ్రి ఆర్ఎస్ గవాయి. ఆయన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాలో ప్రముఖ నేత. బీహార్, సిక్కిం, కేరళ రాష్ట్రాలకు గవర్నర్‌గా చేశారు.మంగళవారం సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ చేశారు. 2019 మే 24న సుప్రీంకోర్టుకు పదోన్నతిపై వచ్చిన జస్టిస్ గవాయ్ సీజేఐగా ఆరు నెలలకుపైగా కొనసాగుతారు. 2025 నవంబర్ 23న సీజేఐగా ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న రెండో దళిత న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ కావడం విశేషం.

## సింధూ జలాల ఒప్పందంపై పునఃపరిశీలించండి

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖలో పేర్కొంది. నిబంధనల ప్రకారం, ఈ లేఖను భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కు పంపినట్లు తెలుస్తోంది. అయితే, భారత్ తన వైఖరిని స్పష్టం చేసింది. "రక్తం, నీరు రెండూ ఏకకాలంలో ప్రవహించలేవు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలోనే తేల్చిచెప్పారు. పాకిస్థాన్‌తో చర్చలు జరిగితే అవి కేవలం ఉగ్రవాదం నిర్మూలన, పీవోకేకు సంబంధించిన అంశాలపైనే ఉంటాయని స్పష్టం చేశారు. సింధూ జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది.

## రాష్ట్రపతితో ఆర్మీ ఉన్నతాధికారులు భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సిందూర్ గురించి వివరించారు. ఉగ్రవాదంపై భారత్ ప్రతిస్పం దనను అద్భుతమైన విజయంగా మార్చిన సాయుధ దళాల శౌర్య ం, అంకితభావాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు" అని పేర్కొన్నారు.

## వరంగల్‌లో అందాల అతివల సందడి

(మొదటి పేజీ తరువాయి)

వరంగల్ జిల్లాల కలెక్టర్లు లావణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వారికి స్వాగతం పలికారు.అనంతరం 22 మంది సుందరీమణులు వేయిస్తంభాల గుడి, ఖిలా వరంగల్ ను సందర్శించారు. ఆ తర్వాత ములుగు జిల్లా రామప్పకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## సమాచార కమిషనర్ల ప్రమాణం

### - అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి

/హైదరాబాద్,మే14: కొత్తగా నియమితులైన రాష్ట్ర సమాచార కమిషనర్లు బుధవారం ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిషనర్లుగా బోరెడ్డి అయో ధ్యరె డ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్ ప్ర మాణస్వీకారం చేసారు.

## సిఎంను కలిసిన సందీప్ సుల్తానియా

/హైదరాబాద్,మే14: ఫైనాన్స్ సెక్రటరీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రిని సందీప్ సుల్తానియా మర్యాదపూర్వకంగా కలిసారు. వివిధ హోదాల్లో పనిచేసిన సందీప్ అపార అనుభం గడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గడ్డుగా ఉన్న సందర్భంగా ఆయన ఫైనాన్స్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ ఆయనకు అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు మృతి

ఆర్మూర్,మే14:నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ మండలం, చేపూర్ గ్రామ జాతీయ 63వ రహదారి మూలమలుపు వద్ద డిసిఎం వ్యాన్, బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు అన్నదమ్ములు మరణించారు. ఈ ప్రమాదంలో ఆర్మూర్ పట్టణ దోబీగల్లీకి చెందిన కొండూరు అర్జున్ (21) ఘటన స్థలంలో మృతి చెందాడు. కొండూరు నరేంద్ర (19) తీవ్ర గాయాలతో కొనఊపిరితో ఉండగా

## పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వా మ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినవారేనని, రైతులను ఆత్మ గౌరవంతో బతికేలా చూస్తున్నామని చెప్పారు. చిత్తశుద్ధితో పని చేసి తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక భాగస్వామ్యం కావా లని సూచించారు. అలాగే ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజి నీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్య్రం వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మిం చిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జున సాగర్, శ్రీరామ్‌సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలను తట్టు-కుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

(మొదటి పేజీ తరువాయి)

వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతు ంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరా లకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిం ది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టిం ది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభు త్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హోమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనియాజమాన్యం నిర్ణయించింది. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు.పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక RTC బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి.

## పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటమా!?

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి ? వరంగల్‌లో కూల్చివేతలు ఎందుకు జరుగుతున్నాయని రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. ఈరోజు (మే 14న) మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించే మార్గాన్ని 'అందం'గా చేయడానికి అని ప్రజలకు చెబుతున్నారు. అలాంటి చర్యలు చేస్తున్న మీ కాంగ్రెస్ నేతలు మీది ప్రజా పాలన అని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలంటూ ఘాటుగా స్పందించారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఏముందంటే.. రోడ్డు పక్కన ఉన్న పేదల గుడిసెలు, వారి చిన్న చిన్న షాపులను సిబ్బంది తొలగిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లో పాల్గొనే అందెగత్తెలు నేడు వరంగల్ జిల్లాకు రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప టెంపుల్ లాంటి ప్రముఖ కట్టడాలను వారు సందర్శించనున్నారు. దాంతో తమ లాంటి పేదలకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారెవరో విదేశాల నుంచి అందగత్తెలు వస్తే మాకు అన్యాయం ఎందుకు చేస్తున్నారు. మా పొట్ట ఎందుకు కొడుతున్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసింది మేమా, లేక మిస్ వరల్డ్ అందెగత్తెలు వచ్చి ఓట్లు వేశారా అని కొందరు పేదలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## ఇళ్ల పేరిట పదేళ్లపాటు ప్రజలను మోసం చేశారు:భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటింటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాల కింద చేసిన ఖర్చు వివరాలను లెక్కలతో సహా త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన లబ్ధి వివరాలను తయారుచేసి వివరాలు కూడా వెల్లడిస్తామని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం ఇలా ప్రతి ఇంటికీ వేలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆ వివరాలను పూర్తిగా త్వరలో బహిర్గతం చేస్తామని అన్నారు.ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేళ్లు పాలించిన వారు రాష్ట్రాన్ని గాలికి వదిలేసి, 7 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయారని మండిపడ్డారు.ఆదాయం లేకపోయినా, అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ మొదటి ఏడాదిలోనే పెద్ద సంఖ్యలో ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఐదేళ్లలో రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని అన్నారు. అటవీ హక్కు చట్టం ద్వారా పట్టా పొందిన రైతులందరికీ ఇందిరా గిరి జలవికాసం ద్వారా ఉచితంగా బోర్లు, పంప్ సెట్లు, సోలార్ విద్యుత్, పామాయిల్, అవకాడో మొక్కలు ఉచితంగా అందజేస్తామని అన్నారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 34 మంది కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు రూ. 34,03,944 విలువ గల చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,వైరా ఎంఎల్ఎ మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ట్రాన్స్‌కో ఎస్ఇ శ్రీనివాసాచారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతిబాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆర్‌డిఒ జి. నర్సింహారావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పిఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఏడిఏ విజయ్ చందర్, తహశీల్దార్లు ఉషా శారద, పున్నం చందర్, ఎంపిడిఒలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ పోస్టులను మహిళలకు ఎందుకు ఇవ్వడం లేదు?

(మొదటి పేజీ తరువాయి)

రఫేల్ లాంటి అత్యాధునిక యుద్ధ విమానాలనే అమ్మాయిలు నడుపుతున్నప్పుడు, మరి వారికి లీగల్ పోస్టులను ఎందుకు ఇవ్వడం లేదని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది.భారత సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ లీగల్ పోస్టుల కోసం ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో అష్నూర్ కౌర్, ఆస్థ త్యాగీ అనే ఇద్దరు మహిళా అధికారులు వరుసగా 4, 5వ ర్యాంకులు సాధించారు. అయినప్పటికీ వారిని విధుల్లోకి తీసుకోలేదు. దీనితో వాళ్లిద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పురుష అభ్యర్థులకన్నా తమకు మెరిట్ ఎక్కువగా ఉన్నా, మహిళల కోటాల్లో ఖాళీలు లేవంటూ తమను ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మొత్తం 6 పోస్టులు మాత్రమే ఉన్నాయని, అందులో మహిళలకు 3 పోస్టులు మాత్రమే కేటాయించామని, అందుకే మెరిట్ ఉన్నప్పటికీ తమను ఎంపిక చేయలేదని ఉన్నతాధికారులు చెప్పారని వారిద్దరూ అన్నారు.వీరి పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్? మన్మోహన్?లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "భారత వాయుసేనలో మహిళలు రఫేల్ యుద్ధ విమానాలను నడిపేందుకు అనుమతి ఉన్నప్పుడు, ఇండియన్? ఆర్మీలోని లీగల్ బ్రాంచీల్లో పురుషుల కంటే మహిళలను ఎక్కువ సంఖ్యలో విధుల్లోకి తీసుకోవడంలో కష్టం ఏముంది? స్త్రీ-పురుష భేదంతో సంబంధం లేకుండా అవి తటస్థ పోస్టులను కేంద్రం చెబుతోంది. అలాంటప్పుడు మెరిట్ సాధించిన మహిళలకు ఎందుకు పోస్టులను కేటాయించడం లేదు? స్త్రీ-పురుష సమానత్వం అంటే మహిళలకు, పురుషులకు సమాన అవకాశాలు కల్పించడం కాదు. అబ్బాయిలైనా, అమ్మాయిలైనా అర్హత ఉంటే అవకాశం ఇవ్వడమే" అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. అనంతరం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది.



## జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట..

- భూకబ్జా కేసులో సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్
- దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని షరతులు

/న్యూఢిల్లీ, మే 14: ఆర్మూర్ మాజీ శాసనసభ్యుడు జీవన్ రెడ్డికి సర్వోన్నత న్యాయస్థానంలో ఊరట లభించింది. మొయినాబాద్ ప్రాంతంలో ప్రైవేటు భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ వ్యవహారంలో దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. గతంలో ఇదే భూ వివాదానికి సంబంధించి జీవన్ రెడ్డి దాఖలు చేసుకున్న పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దర్యాప్తు ప్రక్రియకు సంపూర్ణంగా సహకరించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ జీవన్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయిం చారు. సుప్రీంకోర్టులో ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా, జీవన్ రెడ్డి తరపున వాదనలు వినిపిం చిన న్యాయవాది, ఇదే కేసుకు సంబంధించి ఆయన కుటుంబ సభ్యులకు ఇప్పటికే బెయిల్ లభించి ందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ పార్థివాలా నేతృత్వంలోని ధర్మాసనం, జీవన్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని, విచారణ ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు కల్పించరాదని స్పష్టం చేసింది. ఒకవేళ దర్యాప్తునకు సహకరించని పక్షంలో, సంబంధిత విచారణాధికారులు చట్టప్రకారం తగిన చర్యలు తీసుకునేందుకు సుప్రీంకోర్టు వెసులుబాటు కల్పించింది.



# కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్ తో మహిళలు ముందుకు సాగాలి

## రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క

### రామప్ప ఆలయాన్ని సందర్శించిన ప్రపంచ సుందరీమణుల బృందం

### అపూర్వ ఘన స్వాగతం పలికిన జిల్లా యంత్రాంగం

### గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య ప్రదర్శనలతో కళాకారుల స్వాగతం



**ములుగు, మే -14:** కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్ తో మహిళలు ముందుకు సాగాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్కఅన్నారు. వరల్డ్ హెరిటేజ్ దేవాలయంగా యునెస్కో వారిచే గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని బుధవారం 35 దేశాలకు చెందిన ప్రతినిధులతో కూడిన ప్రపంచ సుందరీమణుల టీమ్ సందర్శించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ శబరిష జిల్లా అధికారులు, టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరీమణుల బృందానికి గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య కళాకారుల ప్రదర్శన ద్వారా ఆత్మీయ ఘన స్వాగతం పలికారు.

దేవాలయంలోకి చేరుకున్న సుందరీమణుల ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్ర ముగ్ధలయ్యారు. ఆలయ















తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు.

తెలుగుదనం ఉట్టిపడేలా పట్టుచీర / పట్టు పరికిణిలు కట్టుకొని తిలకం దిద్దుకొని అచ్చం తెలంగాణ అమ్మాయిల లాగా రామప్ప ఆలయం ప్రపంచ సుందరిమణులు సందర్శించారు. ఆలయానికి సంబంధించిన చిత్రాలను సెల్ ఫోన్ లలో ఫోటోలు తీసుకున్నారు. ప్రపంచ సుందరిమణుల పర్యటన సజావుగా జరిగేలా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేకంగా పర్యవేక్షించారు. అనంతరం రామప్ప ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద తెలంగాణ సాహిత్య అకాడమీ మరియు భాషా సాంస్కృతిక శాఖ వారి రాణి రుద్రమదేవి వేషధారణలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ శ్రీమతి అలేఖ్య పుంజరి ఆధ్వర్యంలో కాకతీయ రాజుల పరిపాలన చారిత్రాత్మక అంశాలను నృత్య రూపం, రంజిత్ పేరణి నృత్య కళా బృందం వారిచే పేరణి నృత్యం, 65 మంది పేరణి కళాకారులతో సత్యం శివం సుందరం శివతాండవం, లైట్ సౌండ్ షో ప్రదర్శించారు

అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ, సాంస్కృతిక చారిత్రక కట్టడాలకు నిలయం ములుగు ప్రాంతమని, ఇక్కడికి ప్రపంచ సుందరిమణుల పోటీల కోసం 35 దేశాల నుంచి విచ్చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రకృతితో కలిసిపోయి శతాబ్దాల పాటు జీవించిన గిరిజనుల జీవన విధానం, ఆత్మగౌరవం స్వాతంత్రం కోసం రాజులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సమ్మక్క సారలమ్మ ధీరత్వం నిదర్శనం ములుగు జిల్లా అని అన్నారు.మహిళలు ధైర్యవంతులు శక్తివంతులని సమ్మక్క సారలమ్మ, రాణి రుద్రమదేవి నిరూపించారని తెలిపారు. నేడు మంత్రిగా మాత్రమే కాకుండా ఈ ప్రాంత బిడ్డగా ఈ వేడుకకు హాజరు కావడం సంతోషంగా ఉందని, అందం అనేది కేవలం బాహ్యంగా కనిపించేది కాదని, నిజమైన అందం మనసు లోపల ఉంటుందని, ఇతరుల అభివృద్ధి చేయడంలో దాగి ఉంటుందని అన్నారు. ములుగు ప్రాంతం సృజనాత్మకతకు, దైవత్వానికి కేంద్రంగా ఉంటుందని, యునెస్కో గుర్తించిన వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప ఆలయం 13వ శతాబ్దంలో కాకతీయ రాజులు నిర్మించారని, ఈ ప్రాంత ఔన్నత్యం గొప్పతనానికి ప్రత్యేకగా ఈ నిర్మాణం నిలుస్తుందని అన్నారు. పూర్వీకులైన కాకతీయ రాజులు టెంపుల్ టౌన్స్ , ట్యాంక్ నిర్మాణం చేశారని , అదే విధంగా నేడు మహిళలు కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్ పెంచుకోవాలని, దీని ద్వారా మన వ్యక్తిత్వం తో పాటు సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు

ప్రపంచ సుందరిమణుల పోటీల్లో పాల్గొనే మహిళలందరికీ ములుగు ప్రాంత ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం మంత్రి సీతక్క ప్రపంచ సుందరి మనలను డయాస్ మీదికి ఆహ్వానించి గౌరవ సూచీకంగా ఘనంగా సత్కరించారు

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో రచించి ముద్రించబడిన కాకతీయుల కళా వైభవం పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,, జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర జిల్లా ఎస్పీ శబరిష తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదరుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం

**వర్ధన్నపేట:** రేపు అనగా 15-05-2025 గురువారం రోజున ఉదయం 11:00 గం.లకు వర్ధన్నపేట టౌన్ లోని ఫంక్షన్ హాల్ నందు పర్వతగిరి, వర్ధన్నపేట టౌన్, వర్ధన్నపేట వర్ధన్నపేట మండలాలు 3, 14, 43వ డివిజన్ల నాయకులతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించబడును...ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మన ప్రియతమ నాయకులు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు, ఎంపీ శ్రీమతి కడియం కావ్య, పిసిసి అబ్జర్వర్లు అమీర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారు మరియు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని,టిపిసిసి, డిసిసి నాయకులు, వివిధ స్థాయి చైర్మన్లు పాల్గొంటారు ముఖ్య గమనిక:- పర్వతగిరి, వర్ధన్నపేట టౌన్, వర్ధన్నపేట మండలాలు 3, 14, 43వ డివిజన్ల పరిధిలోని జిల్లా, బ్లాక్, మండల, డివిజన్, అధ్యక్షులుగా పోటీ చేసే వారు తమ తమ (ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, 2ఫొటోస్ ) బయోడేటాను వరంగల్ జిల్లా అబ్జర్వర్లు అమీర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర గార్లకు అందజేయగలరని తెలియజేస్తున్నాము. ఈ సమావేశానికి పర్వతగిరి, వర్ధన్నపేట టౌన్, వర్ధన్నపేట మండలాలు 3, 14, 43వ డివిజన్ల పరిధిలోని మండల, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వర్కింగ్ ప్రెసిడెంట్స్, కమిటీ సభ్యులు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మండల, డివిజన్ యూత్, మహిళా కాంగ్రెస్, కిసాన్ సెల్, బిసి, ఎస్సి, ఎస్టి మైనారిటీ వివిధ డిపార్ట్మెంట్ల అధ్యక్షులు(ఫ్రంట్ ఆర్గనైజర్స్) గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు, సకాలంలో హాజరు కాగలరని మనవి.వర్ధన్నపేట ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం..

## కొందరు హైకోర్టు జడ్జిల 'అనవసర విరామాల'పై సుప్రీంకోర్టు అసంతృప్తి

### హైకోర్టు జడ్జీల తీరుపై సుప్రీం సీరియస్!




**న్యూ ఢిల్లీ** న్యాయమూర్తుల పనితీరుకు ఆడిట్ అవసరమన్న అత్యున్నత న్యాయస్థానంప్రజల సొమ్ముతో న్యాయమూర్తులకు జీతభత్యాలు, సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడిదానికి తగినట్లుగా వారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు కొందరు హైకోర్టు న్యాయమూర్తులు తరచూ అనవసరంగా కాఫీ బ్రేక్‌లు తీసుకోవడం, విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, తీర్పుల వెల్లడిలో తీవ్ర జాప్యం చేయడం వంటి అంశాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగిన విషయమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్. కోటేశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం నాడు వ్యాఖ్యానించింది.

న్యాయమూర్తుల పనితీరు, వారిపై వెచ్చిస్తున్న ఖర్చులకు మధ్య పొంతన ఉందో లేదో సమీక్షించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.ప్రజల సొమ్ముతో న్యాయమూర్తులకు జీతభత్యాలు, సౌకర్యాలు కల్పిస్తున్నామని, దానికి తగినట్లుగా వారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు హితవు పలికింది. కొందరు న్యాయమూర్తులు అంకితభావంతో పనిచేస్తున్నప్పటికీ, మరికొందరు తరచూ విరామాలు తీసుకోవడం, కేసుల విచారణలో జాప్యం చేయడం ఆందోళనకరమని పేర్కొంది. ఈ నేపథ్యంలో, హైకోర్టు న్యాయమూర్తుల పనితీరుపై సమగ్ర ఆడిట్ నిర్వహించాల్సిన సమయం ఆసన్నమైందని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది.జార?ండ్ హైకోర్టులో ఓ క్రిమినల్ అప్పీల్‌పై 2022లో తీర్పును రిజర్వ్ చేసినప్పటికీ, సుదీర్ఘకాలం వెలువరించకపోవడంతో నలుగురు నిందితులు (పిటిషనర్లు) సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీం జోక్యం తర్వాత వెలువడిన తీర్పులో ముగ్గురు నిర్దోషులుగా తేలగా, మరొకరికి బెయిల్ లభించింది. హైకోర్టు తీర్పు ఆలస్యం కారణంగా నిర్దోషులు ఏళ్ల తరబడి జైల్లో మగ్గాల్సి రావడంపై ధర్మాసనం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. సరైన సమయంలో తీర్పులు వెలువడితే, వారు మూడేళ్ల క్రితమే స్వేచ్ఛా వాయువులు పీల్చేవారని వ్యాఖ్యానించింది.విచారణ సందర్భంగా, "కొందరు న్యాయమూర్తులు చాలా కష్టపడి పనిచేస్తున్నారు, కానీ అదే సమయంలో కొందరు అనవసరంగా కాఫీ బ్రేక్‌లు, ఇతర విరామాలు తీసుకుంటున్నారు. మధ్యాహ్న భోజన విరామం ఉన్నది దేనికి? హైకోర్టు న్యాయమూర్తుల గురించి మేం చాలా ఫిర్యాదులు వింటున్నాం" అని జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది చాలా పెద్ద సమస్య అని, దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.హైకోర్టు న్యాయమూర్తులపై ఎంత ఖర్చు చేస్తున్నాం, వారి నుంచి ఎంత ఫలితం వస్తోందనేది అంచనా వేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడేందుకు, తీర్పుల వెల్లడిలో జాప్యాన్ని నివారించేందుకు తప్పనిసరి మార్గదర్శకాలు అవసరమని నొక్కి చెప్పింది. ఈ కేసును అలహాబాద్ హైకోర్టుకు సంబంధించిన మరో సారూప్య కేసుతో జత చేస్తూ, దేశవ్యాప్తంగా అన్ని హైకోర్టుల నుంచి తీర్పుల రిజర్వేషన్, వెల్లడికి సంబంధించిన డేటాను సేకరించాలని రిజిస్ట్రీని ఆదేశించింది. తదుపరి విచారణను జూలై నెలకు వాయిదా వేసింది.

## ఘనంగా కేశెట్టి ప్రసాద్ జన్మదిన వేడుకలు

**ఉప్పల్, మే 13(న్యూస్ 9):** కాప్రా సర్కిల్ ఏ.ఎస్ రావు నగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవి (బిల్లా) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రసాద్‌ను శాలువాతో సన్మానించారు, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు



అజీజ్, బాజీ పాషా యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైకల్యం శరీరానికి మాత్రమే,మనస్సుకు కాదు.



**ములుగు జిల్లా.** దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే రెట్రో ఫి టెడ్ మోటార్ వాహనాలు పంపిణీ చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.వైకల్యం శరీరానికి మాత్రమే,మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.జిల్లా పరిషత్ కార్యాలయం లో జిల్లా సంక్షేమ అధికారిణి కే. శిరీష అధ్యక్షతన మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన 6 దివ్యాంగులకు బ్యాటరీ తో నడిచే ట్రై సైకిళ్లను అంది%శీ%చే%శీ%దుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమేనని మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు సకలాంగులకు ఏమాత్రం తీసిపోరని వారు ఇంకా విభిన్న సామర్థ్యాలను కలిగి ఉంటారని కొనియాడారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే దివ్యాంగులకు ఉపాధి కల్పించడం లో భాగంగా వారికి ఉద్యోగ అవకాశాల కొరకు ఏ ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా వారికోసమే ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేసుకుంటే వారి అర్హతలకు తగిన ఉద్యోగం లభించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో మన ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమ కోసం వారి సాధికారతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగుల చేతికి ఊతకర్రలా మన ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, దివ్యాంగులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకంలో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలోని దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా మాట్లాడుతూ దివ్యాంగులకు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ సహాయ ఉపకరణాలను ఉచితంగా అందించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. దివ్యాంగులు, ఈ సహాయ ఉపకరణాలను సక్రమంగా వినియోగించుకొని తమ వైకల్యాన్ని అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల వద్దకే ప్రజా పాలన.

**మిర్యాలగూడ శాసనసభ్యులు గ్రామ ప్రజల సమస్యలపై సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం.**

**ప్రజా సమస్యల పరిష్కారం కొరకు తీసుకున్న చర్యలపై గ్రామ ప్రజలు హర్షం**



**మిర్యాలగూడ 14 మే,( న్యూస్ : 9 )** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలో గల అన్నారం గ్రామంలో పలు ప్రజా సమస్యలపై స్థానిక శాసనసభ్యులకు ఫిర్యాదులు అందడంతో వెంటనే స్పందించి మౌలిక వసతులైన త్రాగునీరు,విద్యుత్ సమస్యలపై సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులతో సంయుక్తంగా అనేక ప్రజా సమస్యలపై గ్రామ ప్రజల సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించి వారి సమస్యలను నేరుగా పరిశీలించుట కొరకు పరిష్కార మార్గాలను తెలియజేసి అనంతరం ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రామస్థుల నుండి తెలియజేసిన సమస్యలను సంబంధిత ప్రభుత్వ అధికార సిబ్బంది వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.మా దృష్టికి తీసుకొచ్చిన ఈ సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారమయ్యే దిశగా తగు చర్యలు తీసుకోవాలని అందుకు మా వైపు నుండి ఎల్లప్పుడు సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. మా గ్రామ ప్రజా సమస్యలపై ప్రత్యక్షంగా సంబంధిత ఉన్నతాధికార సిబ్బంది బృందంతో తమ గ్రామానికి వచ్చి సమస్యలను తెలుసుకోవడమే కాకుండా నిబద్ధతతో కూడిన పరిష్కార మార్గాల దిశగా తగు చర్యలను తీసుకొనుటకు సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారి సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం పట్ల సంబంధిత గ్రామ ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా హర్షం వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారితో పాటుగా సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికార సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు,గ్రామ ప్రజల మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ

## వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు గారు



**వరంగల్** మామునూర్ గార్డెన్స్ నందు కాంగ్రెస్ నాయకులు దశరథం గారి బంధువులు అమరావాదీ అక్షిత - అభిచందన్ రెడ్డి కార్ల వివాహ మహోత్సవ పాల్గొని ఆశీర్వదించారు.. రెడ్డి కన్వెన్షన్ హాల్ నందు హాసన్పర్తి మల్లారెడ్డిపల్లె గ్రామానికి చెందిన %=వీూ% డాక్టర్ రవికుమార్ గార్ల కుమార్తె సంజన - అరుణ్ ల వివాహ మహోత్సవంలో పాల్గొని ఆశీర్వదించారు.హాసన్పర్తి మండల కేంద్రంలో సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ నందు కాంగ్రెస్ నాయకులు మేకల ఆనంద్ గారి అన్న కుమార్తె మౌనిక - ప్రవీణ్ ల వివాహ మహోత్సవంలో పాల్గొని ఆశీర్వదించారు హసన్పర్తి మండల పరిధి లోని మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చిర్ర సుమలత - విజయ్ గార్ల కుమార్తె ఐశ్వర్య , కుమారుడు సిద్ధార్థ్ దొంతి కట్టించే కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.వర్ధన్నపేట ఉప్పరపల్లి క్రాస్ రోడ్ లోని లక్ష్మి గార్డెన్స్ నందు కక్కిరాలపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు పెండ్ల సంపత్ గారి కుమారుడు సంతోష్ కుమార్ - రేవతి ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు..పర్వతగిరి మండల పరిధిలోని రోళ్ళకల్ గ్రామం నందు ఎమ్మెల్యే నాగరాజు గారి వ్యక్తిగత సహాయకుడు బానోత్ అనిల్ నాయక్ - ఉషా ల నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని మూడుముళ్ల బంధంతో ఒకటి కాబోతున్న జంటను ఆశీర్వదించారు.పర్వతగిరి మండల పరిధిలోని నారాయణపురం గ్రామం నందు మూడు పావని - నరేష్ ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## డ్రెస్ కోడ్ పాటించని ఏరియా ఆసుపత్రి

**సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బంది**







**14బిబిబినే న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** డ్రెస్ కోడ్ పాటించకపోవడం వల్ల ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన అధికారులు ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకి డాక్టర్స్ ఎవరో పారామెడికల్ సిబ్బంది ఎవరో సహాయక సిబ్బంది ఎవరో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది సింగరేణి యాజమాన్యం విధిగా డ్రెస్ మెటీరియల్ పంపిణీ చేస్తున్న కూడా కొంతమంది ఉద్యోగులు వాషింగ్ అలవెన్స్ మరియు డ్రెస్ మెటీరియల్ తీసుకొని కూడా కోడ్ ధరించట్లేదని విమర్శలు వినిపిస్తున్నాయిడాక్టర్లు మరియు పారామెడికల్ సిబ్బంది మాత్రమే డ్రెస్ కోడ్ ధరించి విధులు నిర్వహిస్తున్నప్పటికీ ,సిబ్బంది కొరత వలన గనుల నుంచి డిప్యూటేషన్ పై వచ్చిన సిబ్బంది మాత్రం డ్రెస్ కోడ్ పాటించకపోవడం వలన ఎవరు ఏంటో తెలియని పరిస్థితి నెలకొంది బదిలీ వర్కర్స్ ,అండర్ గ్రౌండ్ జనరల్ మజ్దూర్ లు మరియు డిప్యూటేషన్ పై వచ్చిన మహిళా కార్మికులు డ్రెస్ కోడ్ పాటించకపోవడం వలన ఎవరు మినిస్ట్రీయల్ స్టాప్ తెలియక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులని ఎదుర్కొంటున్నారు. ఏరియాలోని ఒక పెద్ద గని నుండి డిప్యూటేషన్ పై వచ్చిన మజుదూర్లు సరైన డ్రెస్ కోడ్ పాటించకపోవడం వలన ఆఫీస్ అటెండర్ ఆ కాదా అనే విషయం తెలియడం లేదు. ఫార్మసీలో పనిచేసే డిప్యూటేషన్ మజ్దూర్లు డ్రెస్సు కోడ్ పాటించకుండా ఉద్యోగులతో దురుసుగా ప్రవర్తిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు .ఆస్పత్రి యాజమాన్యం వారిని వారించలేక పోతుంది కావున ఈ విషయాన్ని ఆసుపత్రి సూపరిండెంట్, సి ఎం ఓ, ఏరియా జిఎం మరియు సీ అండ్ ఎండి దృష్టి సారించి ఒకే కుటుంబం ఒకే గమ్యం ఒకే లక్ష్యం అనే స్ఫూర్తిని కాపాడాలని ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు సింగరేణి వ్యాప్తంగాఅన్ని గనులు ,ఏరియా ఆసుపత్రులు, డిపార్ట్మెంట్ల సిబ్బంది విధిగా డ్రెస్ కోడ్ ధరించి విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఏరియా ఆసుపత్రి సిబ్బంది ధరించకపోవడం వలన విమర్శలు వెలివెత్తుతున్నాయికావున యాజమాన్యం వెంటనే డ్రెస్ కోడ్ పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి కి వస్తున్న అధికారులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు

## సర్టిఫికెట్స్ ఇష్యూ పేరుతో అదనపు


## వసూళ్లకు పాల్పడే పాఠశాలలపై చర్యలు



**- మే 14:బిన్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** పదవ తరగతి తర్వాత పై చదువులకు వెళ్లే విద్యార్థులకు స్టడీ,బదిలీ,ఎస్ఎస్సి ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇచ్చే క్రమంలో మరియు ఫెయిర్ వెల్,(ఫ్రెషర్స్ పార్టీలకు ప్రైవేట్ పాఠశాలల యజమానులు అక్రమ వసూళ్లు చేస్తున్నట్టు పత్రికాలలో రావడం జరిగింది.ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇచ్చే బాధ్యత యాజమాన్యాలకు కలదు.సర్టిఫికెట్స్ ఇష్యూ చేసే క్రమములో ప్రైవేట్ పాఠశాలల యజమానులు అదనంగా డబ్బులు ఇవ్వమని తల్లిదండ్రులపై ఒత్తిడి చేసిన,కంప్లైంట్స్ వచ్చిన సదరు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోబడును.విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయములో మిమ్ములను అదనపు డబ్బులు అడిగినా ఇస్తేనే సర్టిఫికెట్ ఇస్తామని ఒత్తిడి చేసిన విద్యాశాఖ దృష్టికి తీసుకు రాగలరు.ఇలాంటి సంఘటనలు మా దృష్టికి వస్తే అట్టి పాఠశాలల గుర్తింపును రద్దు చేయడంతో పాటు చర్యలు తీసుకోబడునని మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య బుధవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## దమ్మాయిగూడ ఉర్సు షరీఫ్‌లో మల్లారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు

**దమ్మాయిగూడ, మే 14(న్యూస్ 9):** మేడ్చల్ నియోజకవర్గం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సద్గురు ఖాజా మొహమ్మద్ ఫాజిల్ ఆఫ్జల్ చిస్తి నాయాబే మిరజాల్ కలందరి ఉర్సు షరీఫ్ కార్యక్రమంలో మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని దర్గాలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు భాస్కర్ గౌడ్,



సంపనబోల్ నరసింహ గౌడ్, వసుపతి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అమర జవాన్ సందీప్ కుటుంబానికి మల్లారెడ్డి ఆర్థిక సహాయం

**మేడ్చల్, మే 14(న్యూస్ 9):** ములుగులోని కర్రే గుట్ట వద్ద నక్సలైట్ల దాడిలో వీరమరణం పొందిన ఘట్‌కేసర్‌కు చెందిన సీఆర్‌పీఎఫ్ ఏఆర్ జవాన్ తిక్క సందీప్ కుటుంబానికి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు .బుధవారం సందీప్ ఇంటికి వెళ్లిన మల్లారెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. మే 8న ఛత్తీస్‌గఢ్



సరిహద్దులోని కర్రే గుట్టలో నక్సలైట్లు పేల్చిన ల్యాండ్‌మైన్ దాడిలో సందీప్ వీరమరణం పొందిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కమిటీల ఎన్నిక ప్రతిపాదనలు అధిష్టానానికి పంపిన నేతలు

**ఉప్పల్, మే 14(న్యూస్ 9):** మల్కాజ్‌గిరి పార్లమెంట్, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ టీడీపీ కంటెస్టెంట్ కార్పొరేటర్ రుద్రగోని రాంచందర్ గౌడ్ ఆధ్వర్యంలో చర్లపల్లి డివిజన్ కమిటీల ఎన్నిక సందర్భంగా ప్రతిపాదనలను సిద్ధం చేసి అధిష్టానానికి పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము ఉపేందర్, బింగి బిక్షపతి గౌడ్, కె. ప్రేమ్ కుమార్ గౌడ్, నాథం గౌడ్,



సత్యం యాదవ్, నందం గౌడ్, బాలకృష్ణ, కె. కృష్ణారావు, ఉత్తిష్ఠ సురేష్ గుప్తా, డి. కృష్ణ, కె. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ సీపీ సుధీర్ బాబు

## చైతన్యపురి పోలీస్ స్టేషన్ సందర్శన




**రాచకొండ కమిషనరేట్, మే 14(న్యూస్ 9):** రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ బుధవారం చైతన్యపురి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ ఆవరణను పరిశీలించి, దాని పనితీరులోని వివిధ అంశాలను సమీక్షించారు. స్టేషన్ రికార్డులు, రిసెప్షన్ మరియు పెట్రోలింగ్ సిబ్బంది పనితీరు, సీసీటీవీ వ్యవస్థల నిర్వహణను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

## కీసర మండల నూతన ఇన్చార్జి

## ఎంఈఓగా జమదగ్ని నియామకం

**కీసర, మే 14(న్యూస్ 9):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జమదగ్ని కీసర మండల నూతన ఇన్చార్జి మండల విద్యాధికారి (ఎంఈఓ)గా నియమితులయ్యారు.ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఎంఈఓ శశిధర్ స్థానంలో జమదగ్ని ని నియమిస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నరసింహ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.



### ఖిలా వరంగల్ కోటను సందర్శించిన వివిధ దేశాల

# సుందరీమణుల పోటీదారుల బృందం

## కాకతీయ కళాతోరణం వద్ద ఫోటోలు దిగిన వివిధ దేశాల సుందరీమణులు..



**వరంగల్ :** కాకతీయ చారిత్రక కట్టడాలను తిలకించి, సౌండ్ అండ్ లైట్, ఫ్లియా మార్కెట్, సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించిన సుందరిమణులకు ఈ సందర్భంగా మిస్ అర్జెంటీనా, మిస్ కెనడా, మిస్ పనామా, యునైటెడ్ స్టేట్స్, పరాగ్వే తదితరులు తెలంగాణ సాంప్రదాయం, సంస్కృతి అద్భుతమైనదని కొనియాడారు....ప్రపంచ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,కుడా ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, చేతుల మీదుగా వరంగల్ ప్రఖ్యాతిగాంచిన చేనేత కలంకారి దర్రీస్, చపాట మిర్చి, పాకాల, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా రూపొందించిన సావనీర్ లో కూడిన బహుమతులను





సుందరీమణుల పోటీల్లో భాగంగా ఓరుగల్లు సందర్శించిన సుందరిమణులకు వరంగల్ కోటలో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ , ఎమ్మెల్సీ సుందరీమణులకు అందించే కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి అంకిత్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.....



# పిఒకె మనకు దక్కుతుందా?




పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి సాధించుకోవాలన్న పట్టుదలతో భారత ప్రభుత్వం ఉంటోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పగించడం మినహా మరో విషయం లేదని, అంతకు మించి మాట్లాడేది లేదని స్పష్టం చేసింది. కశ్మీర్ సమస్య పరిష్కారానికి మధ్యవర్తిత్వం వహిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చొరవ చూపించినా దానికి భారత్ ఒప్పుకోవడం లేదు. ఇందులో ఎవరి మధ్యవర్తిత్వాన్ని కోరుకోవడం లేదని కరాఖండీగా చెప్పింది. చారిత్రాత్మకంగా ఒకప్పుడు కశ్మీర్ రాచరిక రాష్ట్రంలో భాగమైన పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పిఒకె)ను 1947లో పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించింది. 1947లో భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పుడు భారతదేశంలో లేదా పాకిస్థాన్‌లో చేరడం లేదా స్వతంత్రంగా ఉండటం అనే ఎంపికకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు బ్రిటిష్ వారు అవకాశం కల్పించారు. ఆ సమయంలో జమ్మూకశ్మీర్ పాలకుడు మహారాజు హరిసింగ్ స్వతంత్ర రాజ్యంగా ఉండాలనే హోదాను ఎంచుకున్నారు. అయితే 1947లో పూంచ్‌లో హరిసింగ్ ఆ ప్రాంత రైతులపై విధించిన శిక్షాత్మక పన్నుల కారణంగా తిరుగుబాటు తలెత్తింది. అదే సంవత్సరం అక్టోబర్‌లో వాయువ్య సరిహద్దు ప్రావిన్స్‌కు చెందిన వేలాది మంది పష్టున్ గిరిజనులు మహారాజా పాలన నుంచి జమ్మూకశ్మీర్‌కు విముక్తి కల్పించాలన్న లక్ష్యంతో పాకిస్తాన్ సైన్యం మద్దతుతో పోరాటం సాగించారు. పరిస్థితిని అదుపు చేయడంలో మహారాజా హరిసింగ్ సైన్యం విఫల మైంది. ఫలితంగా తిరు గుబాటుదారులు పూంచ్ జిల్లాలో ఎక్కువ భాగాన్ని తమ అధీనంలోకి తెచ్చుకున్నారు. ముజఫరాబాద్, బారా ముల్లాలను స్వాధీనం చేసుకోవడంలో విజయం సాధించారు. ఇక చేసేదిలేక భారత ప్రభుత్వ సహాయాన్ని మహారాజా కోరారు. దానికి భారత ప్రభుత్వం ఒక షరతు విధించింది. భారతదేశంలో జమ్మూకశ్మీర్ విలీనం ఒప్పందానికి అంగీకరిస్తూ సంతకం చేయాలని సూచించింది. దాంతో మహారాజు హరిసింగ్ అంగీకరించారు. జమ్మూకశ్మీర్ రక్షణ, విదేశాంగ వ్యవహారాలు, కమ్యూనికేషన్ నియంత్రణను భారత ప్రభుత్వానికి అప్పగించారు. దీంతో భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం సంభవించింది. ఫలితంగా రెండు ప్రాంతాలపై స్థిరనియంత్రణ లభించింది. పాకిస్తాన్ మద్దతుగల తిరుగుబాటుదారుల ప్రభావంలో ఉన్న ప్రాంతం పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌గా ఇప్పుడు పిలవబడుతున్నది. పేరుకే స్వయం పరిపాలనా ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతాన్ని పాకిస్తాన్ పరిపాలిస్తోంది. పాకిస్తాన్ ఈ ప్రాంతాన్ని ఆజాద్ కశ్మీర్‌గా వ్యవహరిస్తోంది. దీనికి సరిహద్దులుగా ఉత్తరాన గిల్గిట్ బల్టిస్థాన్ (గిల్గిట్ బల్టిస్థాన్ ఆజాద్ కశ్మీర్‌లో భాగం కాదు). దక్షిణాన పాకిస్తాన్ పంజాబ్, పశ్చిమాన ఖైబర్ పఖ్తూన్‌క్వాలు ఉన్నాయి. తూర్పు వైపున జమ్మూకశ్మీర్ ఉంది. ఈ రెండింటి మధ్య నియంత్రణ రేఖ (ఎల్ఒసి) ఉంది. ఇది భారత, పాకిస్తాన్ మధ్య వాస్తవ సరిహద్దుగా పనిచేస్తుంది. భౌగోళికంగా ఈ భూభాగం మొత్తం వైశాల్యం 13,297 కి.మీ (5134 చదరపు మైళ్లు). ముజఫరాబాద్ నగరం దీని రాజధాని. 2017 జాతీయ జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభా 40,45,366. దాదాపు జనాభా అంతా ముస్లింలే. పిఒకెలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఉంది. అధ్యక్షుడు రాజ్యాంగబద్ధమైన దేశాధినేత కాగా, ప్రధాన మంత్రి, మంత్రుల మండలి మద్దతుతో కార్యానిర్వాహకత్వం వహిస్తారు. ఏకసభ లెజిస్లేటివ్ అసెంబ్లీ ప్రధాన మంత్రి, రాష్ట్రపతి ఇద్దరినీ ఎన్నుకుంటుంది. స్వంత సుప్రీం కోర్టు, హైకోర్టు ఉన్నాయి. అయితే పాకిస్తాన్ ప్రభుత్వ కశ్మీర్ గిల్గిత్ బాల్టిస్థాన్ వ్యవహారాల మంత్రిత్వశాఖ, పాకిస్థాన్ ప్రభుత్వానికి, పిఒకె ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా పనిచేస్తుంది. అయితే దీనికి పాకిస్తాన్ పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం లేదు. పిఒకెలోని ఉత్తరభూభాగం తరచుగా తీవ్ర భూప్రకంపనాలకు గురవుతుంది. 2005లో సంభవించిన భారీ భూకంపం వల్ల లక్షమంది మృతి చెందగా, మరో 30 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. దీనివల్ల ఈ ప్రాంతం మౌలిక సదుపాయాలు, ఆర్థిక వ్యవస్థ విధ్వంసమయ్యాయి. వ్యవసాయం, పర్యాటకం, సేవలు పైనే ఈ ప్రాంతం ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. ఒకవంక పాకిస్తాన్, మరోవంక విదేశీ సాయాలతోనే పిఒకె మనుగడ సాగిస్తోంది. దాదాపు 87% పిఒకె కుటుంబాలకు వ్యవసాయ భూములు ఉన్నాయి. పిఒకెలో ద్రవ్యోల్బణ ఒత్తిడి ఎక్కువగానే ఉంది. దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు తలెత్తుతున్నాయి. పాకిస్తాన్ ప్రభుత్వ ఉదారవాద విధానాలు, నిరుద్యోగం, అధిక వలసలు ఇవన్నీ తీవ్ర సమస్యలుగా వెంటాడుతున్నాయి. నిరుద్యోగ రేటు 33% వరకు ఉంది. ఉపాధి కోసం యువత గల్ఫ్‌దేశాలకు వలసపోతున్నారు.

### కాల్పుల విరమణ వ్యూహమా?

# ఒత్తిడినా?

పహల్గాం ఉగ్రదాడి భారతదేశ ప్రజల హృదయాలను తీవ్రంగా గాయపరిచింది. అమాయకులైన పర్యాటకులను మతం పేరు అడిగి మరీ చంపిన విధానాన్ని దేశం జీర్ణించుకోలేకపోయింది. దేశవ్యాప్తంగా ఆందోళనలు, ఆవేదనలు వెల్లువెత్తాయి. ఈ దాడికి ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ఉగ్రవాద స్థావరాలపై సంచలనాత్మక ప్రతీకార చర్యగా నిలిచింది. శత్రు శిబిరాల్లోని వందకు పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టడం ద్వారా భారత సైన్యం తమ నిపుణతను, ధైర్యాన్ని మరోసారి నిరూపించింది. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే క్రమంలో కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలు ఒక్కటైన తీరు, రాజకీయాలను వీడి ఏకమైన నాయకుల ప్రవర్తన, ప్రతి భారతీయుడి గుండె చప్పుడులో ఉగ్రవాదాన్ని అణచివేయాలనే ఆకాంక్ష, అన్ని కలిసి దేశంలో జాతీయ చైతన్యాన్ని రగిలించాయి. కానీ, పరిస్థితి ఇక్కడితో ఆగలేదు. సరిహద్దుల్లో పాకిస్తాన్ కాల్పులకు తెరలేపింది. పాకిస్తాన్ ప్రతీ ఒక్క దాడికి భారత సైన్యం అనూహ్య ధైర్యంతో, సమర్థవంతంగా బదులిచ్చింది. ఈ పరిణామాల వల్ల రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఉధృత స్థాయికి చేరాయి. ఈ పరిణామాలు ఇలాగే కొనసాగితే, రెండు అణ్వాయుధ దేశాల మధ్య యుద్ధం తప్పదేమోననే భావన అంతర్జాతీయంగా ఆందోళన వెల్లువెత్తాయి. ప్రపంచంలోని దేశాలన్నీ భారత్ -పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఈ ఉద్రిక్తతలు ఎంతవరకు వెళతాయేమోనని ఆందోళన చెందాయి. ఇటువంటి ఉద్విగ్న వాతావరణంలో 'కాల్పుల విరమణ' అనే ప్రకటన ఒక్కసారిగా వినిపించడం దేశప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇది భారత్ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయమా? లేక అంతర్జాతీయ ఒత్తిడికి స్పందనగా వచ్చిన ఫలితమా? అనే సందేహాలు, అనుమానాలు దేశ మొత్తం విస్తరించాయి. దేశ ప్రజలలో నెలకొన్న ఈ సందేహాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ట్వీట్ మరింత బలపరిచింది. ఆయన ట్వీట్ కాల్పుల విరమణలో అమెరికా పాత్ర ఉందన్న ఊహాగానాలకు ఊపునిచ్చింది.

# కోటికలపూడి పార్టీ ఆధ్వక్షులుగా ఎన్నిక అయినా అర్జా సుధాకర్



**మైలవరం ప్రతినిధి:**కొటికలపూడి తెలుగు దేశం పార్టీ ఆధ్వక్షులుగా ఎన్నిక అయినా అర్జా సుధాకర్ జంపాల సీతారామయ్య, కార్యాలయంలో కలవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి . జంపాల సీతారామయ్య,అర్జా సుధాకర్ కి శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా జంపాల సీతారామయ్య మాట్లాడుతూ.. పార్టీ కోసం ఎనలేని కృషి చేసిన,అర్జా సుధాకర్, ఈరోజు కొటికలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎన్నికవ్వటం, తను పార్టీ కోసం చేసిన సేవలు ఈరోజు పార్టీ బాధ్యతలు అప్పగించింది, అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కార్యకర్తల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# శారీరక సౌష్టానికి వ్యాయామం అవసరం



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మానవుడు శారీరక రుగ్మతలకు గురికాకుండా ఉండుటకు వ్యాయామం చాలా అవసరమని మర్రి పాడు ఇంచార్జ్ గ్రంథ బాండగారి సూచించారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవిజ్ఞాన తరగతుల 17వ రోజు బుధవారం నాడు హాజరైన విద్యార్థులకు నీతికథలు వినడం, చదవడంపై అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి తెలుగు పొడుపు కథలు గురించి వివరణత్మాకంగా నల్ల బోర్డ్ పై వివరించి విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టడం జరిగింది.అనంతరం క్యారెమ్స్, స్నేక్ & లాడర్ లాంటి ఇండోర్ గేమ్స్, వ్యాయామాలు నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది

# మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం :** వేసవిలో దాహార్తిని తీర్చడానికి చలి వేంద్రాలు దోహదం చేస్తాయని, పుణ్య క్షేత్రాల వద్ద ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయం వద్ద బుధవారం చలి వేంద్రాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ప్రతి ఏడాది మావుళ్ళమ్మ దేవస్థాన సభ్యులు దాతల సహకారంతో ఏర్పాటు చేయడం శుభ పరిణామమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. వేసవిలో ప్రతిఒక్కరూ ప్రధాన కూడలిలో ఇటువంటి మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ముందుగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, ఆలయ మాజీ చైర్మన్ కారుమూరి సత్యనారాయణ మూర్తి, రావాడ రామ్మోహన్ రావు, భూషణం ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.ద

# సీబీఎస్ఈ ఫలితాల్లో భారతీయ విద్యా భవన్స్ విద్యార్థులు ప్రతిభ.....



**భీమవరం :** సీబీ ఎస్ఈ పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో భీమ వరం భారతీయ విద్యా భవన్స్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని భవన్స్ చైర్మన్ ఉద్ధరాజు కాశీ విశ్వనాథ్ రాజు, సెక్రెటరీ ఎస్ శ్రీరామరాజు తెలిపారు.భీమవరం ఆనంద పంక్షన్ హాల్లో జిల్లా రైస్ మిల్లర్స్ సహకారంతో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను భవన్స్ యాజమాన్యం అభినందించారు. పదో తరగతిలో సిహెచ్ఎంవి శ్రీకార్తిక్ 488 (98 శాతం) ఆర్ సాయి శ్రీరామ్ 482, ఎస్ కీర్తన 482, సాయి పి పాండ 471 మార్కులతో ప్రతిభ కనబరిచారని,సీబీఎస్ఈ ౦2 లో కే హంసిక 477 మార్కులతో జిల్లాలోనే మొదటి స్థానం సాధించారని తెలిపారు. వారితోపాటు వివెల్ చెక్రిష్ 459, ఏ ఆదర్శ్ 456, జి ప్రణీత్ వర్మ 410, చిరాగ్ అగర్వాల్ 407, కె ధర్మ తేజ 394 మార్కులతో ప్రతిభ కనబరిచారని వారు తెలిపారు.భవన్స్ 5 బ్రాంచ్ (భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి) లోనూ విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అనంతరంకేక్ కట్ చేసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్, డైరెక్టర్ ఎం సత్యనా రాయణ మూర్తి, రఘుపతి రాజు, ప్రిన్సిపాల్స్ సురేష్ బాలకృష్ణన్, వైస్ ప్రిన్సిపాల్ పద్మ, పవన్, కంతేటి వెంకటరాజు,జిల్లా రైస్ మిల్లర్స్ సభ్యులు,ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లక్ష గులాబీ పుష్పాలతో బాల త్రిపుర సుందరి అమ్మవారికి అలంకరణ....



**భీమవరం :** భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ మహోత్సవంలో భాగంగా రెండో రోజు బుధవారం అమ్మవారికి లక్ష గులాబీ పుష్పాలతో అలంకరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో తోటకూర కృష్ణ, ఫణి లక్ష్మీ దంపతులచే ఆలయ అర్చకులు అమ్మవారికి లలితా పారాయణం, హారతులు, నీరాజన మంత్ర పుష్పాలతో అభిషేకాలను నిర్వహించారు.అనంతరం అమ్మవారికి లక్ష గులాబీ లు, వివిధ రకాల పుష్పాలతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. గురువారం ముగింపు రోజున 100 కేజీల పులిహార నైవేద్యం నిర్వహిస్తున్నామని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# బీడీసీ ఛానెల్ అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు, శాసనసభ్యులు కృష్ణ ప్రసాదు





**మైలవరం ప్రతినిధి:**బుడమేరు డైవర్షన్ ఛానల్ అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు. బుధవారం ఉదయం పరిశీలించారు.కొండపల్లి శాంతినగర్, కవులూరు శివారు ప్రాంతాల్లో బుడమేరు డైవర్షన్ ఛానల్ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. బీడీసీ అభివృద్ధికి ప్రభుత్వం రూ.39.05 కోట్లు కేటాయించింది. ఇందులో బుడమేరు హెడ్ రెగ్యులేటర్ మరమ్మతులకు రూ.1.08 కోట్లు, మిగిలిన పనులకు రూ.37.97 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో గత ఏడాది వరద భీభత్సానికి బుడమేరుకు పడిన ప్రధాన గండికి ఇరువైపులా రక్షణ గోడ నిర్మాణాన్ని చేపట్టారు.ఈ పనులను పరిశీలించిన మంత్రి రామానాయుడు, ఎమ్మెల్యే కృష్ణప్రసాదు అక్కడ అధికారులకు, సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. సాధ్యమైనంత త్వరగా నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజను నాటికి పనులు ముగించాలన్నారు.ఇదిలా ఉండగా బీడీసీకి పడిన గండ్లు వల్ల ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఒక్కో గండి వల్ల దాదాపు 60 నుంచి 70 ఎకరాలకు పైగా మాగాణి ముంపునకు గురైందని మంత్రి రామానాయుడు కి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వివరించారు. ప్రాణనష్టం కూడా జరిగిందన్నారు.మైలవరం నియోజకవర్గ పరిధిలోని గత ఏడాది సంభవించిన వరదల ఉధృతికి ఇంకా చాలా చోట్ల చెరువులకు, వాగులకు గండ్లు పడ్డాయని వాటికి కూడా తక్షణమే మరమ్మతులు చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు ని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కోరారు. గతంలో చేసిన పనులకు కూడా నిధులు ఇవ్వాలని కోరారు. తగు చర్యలు చేపడతామని మంత్రి రామానాయుడు వెల్లడించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు, మాట్లాడుతూ బుడమేరు డైవర్షన్ ఛానల్ రక్షణ గోడ పనుల ప్రారంభంతో పాటు, బీడీసీపై అసంపూర్తిగా మిగిలిన మూడు నూతన వంతెనలకు అప్రోచ్ల నిర్మాణానికి రూ.3 కోట్లతో అంచనాలు రూపొందించగా అనుమతులు రావడంతో పనులు ప్రారంభమయ్యాయన్నారు.కొత్త వంతెనలు వినియోగంలోకి వస్తే కొండపల్లి శాంతి నగర్,ఈలప్రోలు వద్ద పాత వంతెనలు తొలగించనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల ఆరు గ్రామాల ప్రజలు, ఉద్యోగులు, రైతుల కష్టాలు తీరనున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య,ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరుపేదల నిరసన సెగ

## నిరుపేదలపై తహసీల్దార్ త్రిభువన్ రెడ్డి దౌర్జన్యం అరికట్టాలి: సిపిఐ





**బద్వేల్/నెల్లూరు బ్యూరో :** గోపవరం మండలం పి పి కుంట వద్ద గత రెండు సంవత్సరాలుగా నీడ గూడు లేని నిరుపేద ప్రజలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో కొంతమంది రాజకీయ స్వార్థాలకు అనుకూలంగా గోపవరం మండల తహసిల్దార్ త్రిభువన్ రెడ్డి వత్తాసు పలుకుతూ.. నిరుపేద ప్రజల పట్ల విచక్షణారహితంగా ప్రవర్తించడం సబబు కాదని గురువారం నాడు గోపవరం తహసిల్దార్ త్రిభువన్ రెడ్డి కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ స్థానిక నాయకులు ఆధ్వర్యంలో నిరుపేదలు నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమం కు మద్దతుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర,,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి విరశేఖర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారిరువు మాట్లాడుతూ అభం శుభం ఎరగని నిరుపేదలపై స్థానిక తహసిల్దార్ దురుసుగా ప్రవర్తించడం సిగ్గుచేటు అని..నిరుపేద మహిళల పై చేయి చేసుకోవడం.. పెదలపై దౌర్జన్యంకు పాల్పడిన గోపవరం తహసీల్దార్త్రిభువన్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలని రాజకీయ ఖద్దర్ చొక్కా నాయకుల అడుగులకు మడుగులు ఎత్తుతున్నారని గత రెండు సంవత్సరాలనుండి పీపీ కుంట వద్ద నివాసం ఉంటున్న పేదల జోలికి రాకుండా ఉండే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని.. హైకోర్టు ఉత్తర్వులను సైతం లెక్కజేయకుండా చట్టావ్యతిరేకంగా వ్యవహరించడం చేసిన గోపవరం తహసీల్దార్ ని విధులనుండి తొలిగించేంతవరకు తమ నిరసన కొనసాగుంతని..నిరుపేదలకు న్యాయం చేయాలని నైతిక విలువలను కాపాడుకోవలసిన అధికారులే చట్ట వ్యతిరేకంగా నిరుపేదలపై తమ స్వార్థానికి వచ్చినట్లు పెత్తనం పులమాలనుకుంటే సిపిఐ పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రజల యొక్క శ్రేయస్సును కోరుకోని వారికి అండ దండ ఉండి వారి కష్టాలను సమస్యలను పరిష్కరించవలసిన అధికారులే వారిపై విచక్షణ రహితంగా పలు అసభ్యకర పదజాలంతో దూషించడం ఎంతవరకు సబబు అని వాపోయారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి విరశేఖర్,పట్టణ కార్యదర్శి బాలు, పి.వి రమణ, ఓబులేసు మరియు పలువురు అఖిల పక్ష సంఘాల నాయకులు, నిరుపేద ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ సస్పెన్షన్ ను రద్దు చేయాలని మూడవ రోజు కొనసాగిన ధర్నా





. **మంగళగిరి:**అక్రమంగా మంగళగిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బి నాగేశ్వరరావును ఏకపక్షంగా యాజమాన్యం కక్షతో అక్రమంగా సస్పెన్షన్ చేయటాన్ని ముక్తకంఠంతో ఏపీ పి టి డి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఖండించారు. బుధవారం మంగళగిరి ఆర్టీసీ డిపోలో మూడవ రోజు కొనసాగిన ధర్నా. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ మంగళగిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి వి నాగేశ్వరావుని అక్రమంగా ఏకపక్షంగా యాజమాన్య కక్షతో అక్రమంగా సస్పెండ్ చేయటాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఎర్ర బ్యాడ్జీలు పెట్టుకొని విధులు నిర్వహించారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో గేట్ మీటింగ్ జరపాలని వారు డిమాండ్ చేశారు. యాజమాన్యం చొరవచూపి సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమాన్ని ఉధృతంగా నిర్వహించి మంగళగిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి అక్రమ సస్పెన్షన్ను రద్దు చేసేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని వారు తెలిపారు.సమస్యలను ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ దృష్టికి తీసుకొని వెళ్లి చర్చించుటకు కూడా అవకాశం లేని విధంగా నిరంకుశంగా ప్రస్తుత యాజమాన్యం వ్యవహరించుట పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అక్రమ సస్పెన్షన్ రద్దు పరిచి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల డిపో స్థాయిలో జరగబోయే ఉద్యమాలకు పూర్తి బాధ్యత యాజమాన్యమే వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు స్వామి, గుంటూరు డిపో 1 సెక్రటరీ రత్నాకర్ , మంగళగిరి డిపో అధ్యక్షులు బి సాంబశివరావు, గౌరవ అధ్యక్షులు చిన్ని సత్యనారాయణ, వీరయ్య, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణ

## ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు

## కడపలో మహానాడు ఏర్పాట్లపై మంత్రులు, సీనియర్ నేతలతో మంత్రి నారా లోకేష్ సమావేశం



. **మంగళగిరి:**కడపలో పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహిస్తామని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలవురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ గారి దగ్గర నుంచి పండుగ వాతావరణంలో మహానాడును నిర్వహించడం జరుగుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. వసతి, రవాణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు రోజుల పాటు మహానాడు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు.మొదటి రోజు తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చ జరగనుంది. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు,నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్,నిమ్మల రామానాయుడు, ఎస్.సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేల జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లాలో జనసేన వర్గ పోరు



**ఆత్మకూరు నెల్లూరు బ్యూరో :** ఆత్మకూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ వర్గం ఒకవైపు జనసేన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తుంటే మరోవైపు ఏపీ టిట్కో చైర్మన్ అజయ్ వేములపాటి మరో వర్గం ఆత్మకూరు జనసేన పార్టీలో యాక్టివ్ గా పని చేస్తున్నావు నీవు, మేము నీకంటే పార్టీలో ముందు వచ్చాము మా కంటే యాక్టివ్గా నువ్వు పనిచేస్తుంటే నీవల్ల నేను పార్టీలో వెనకబడి పోతున్నాను అని దువ్వూరు గ్రామ%శీ% లో దాడి భాను కిరణ్ అనే వ్యక్తి నెల్లూరు చిరంజీవి యువత అధ్యక్షుడు కృష్ణారెడ్డి సహాయముతో ఏఎస్ పేట జనసేన అక్బర్ బాషా వీళ్లు కొంతమంది రౌడీలను తీసుకు వచ్చి సంగం మండలం తరుణ్వాయి గ్రామం లో నివాసం ఉంటున్న సంగం మండల జనసేన సీనియర్ నాయకులు ఆత్మకూరు జనసేన అధ్యక్షులు నలిశెట్టి శ్రీధర్ అనుచరుడు అయినటువంటి మావిళ్ల ఆనందరావు ఇంటి మీదకు రాత్రి 9:30 గంటలకు వెళ్లి ఆయనపై పిడుగులు గుద్ది గాయపరిచారు. చుట్టుపక్కల వారు వచ్చి అడ్డం తీసి వాళ్లకు బుద్ధి చెప్పి పంపించేశారు. ఇటువంటి దుర్మార్గం ఏ పార్టీలో లేదు. జనసేన పార్టీలో ఎంత కష్టపడి పని చేసిన ఇటువంటి రౌడీ మూకల చేతులలో బలైపోతున్న జనసేన కార్యకర్తలు ఎందరో గ్రౌండ్ లెవెల్ లో ఇలా జరుగుతుంది అని ఎవరికి చెప్పుకోవాలో తెలియక నిస్సహాయక స్థితిలో జనసేన కార్యకర్తలు. జనసేన పార్టీ విజయం సాధించక ముందు అజయ్ వేములపాటి అన్ని నియోజకవర్గ ఇన్చార్జిలతో చాలా సన్నితంగా వచ్చాడు.పార్టీ విజయం సాధించిన తర్వాత అజయ్ వేములపాటి ప్రవర్తన ఆలోచన పార్టీకి వ్యతిరేకంగా ఉంది. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఎమ్మెల్సీ నాగేంద్రబాబు మీరైనా నెల్లూరు జిల్లా జనసేన ని దృష్టిలో పెట్టుకుని పది సంవత్సరముల నుండి జనసేన పార్టీ కోసం రాత్రి పగలు తేడా లేకుండా కష్టబడిన జనసేన ఇన్చార్జిలు లో ఒకరిని నెల్లూరు జనసేన అధ్యక్షులుగా నియమించాలని మా యొక్క విన్నపం జై జనసేన....

## మహిళ గొంతు కోసి.. హత్య.. వీడిన మిస్టరీ..



**హైదరాబాద్:** చాంద్రాయణగుట్ట ఐదు రోజుల క్రితం జరిగిన మహిళ హత్య కేసు మిస్టరీ వీడింది. తనను పెళ్లి చేసుకోవాలని మహిళ ఒత్తిడి చేయడంతోనే వ్యక్తి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. మహిళ గొంతు కోసి.. హత్య చేసి.. తగలబెట్టాడు.. ఆపై తనకేం తెలియనట్లు బయటకు వచ్చి కేకలు పెట్టాడు. స్థానికులతో కలిసి మంటలు ఆర్పే యత్నం చేశాడు. మహిళ ఆత్మహత్య చేసుకుందని చిత్రీకరించే ప్రయత్నం చేశాడు.కూలి పనులు చేసుకుంటూ కేశవగిరిలో నివాసం ఉంటున్న కేతావత్ బుజ్జి అనే మహిళ.. భర్త రూప్లా చనిపోవడంతో.. ఒంటరిగా ఉంటోంది. వెస్ట్ బెంగాల్‌కు చెందిన మేస్త్రీ జుల్ఫికర్ అలీతో బుజ్జికి అక్రమ సంబంధం ఏర్పడింది. ఈ క్రమంలో బుజ్జి ఇంటి పక్కనే అతను అద్దెకు దిగాడు. వివాహం చేసుకోవాలని అతనిపై బుజ్జి ఒత్తిడి తెచ్చింది. దీంతో ఆమె అడ్డు తొలగించుకునేందుకు జుల్ఫికర్ అలీ హత్యకు ప్లాన్ చేశాడు. ఈ నెల 8న అర్ధరాత్రి బుజ్జి గొంతు కోసి హత్య చేశాడు. బుజ్జి మృతదేహాన్ని ఇంట్లోనే తగలబెట్టి.. బయటకు పరిగెత్తుకు వచ్చి.. ఏమీ తెలియనట్లు బుజ్జి ఇంట్లో మంటలు చెలరేగాయి అంటూ..

కేకలు పెట్టి చుట్టు పక్కలవాళ్లను లేపాడు. హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కాల్ డేటా ఆధారంగా జుల్ఫికర్ అలీయే హత్య చేశాడని పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు.ఇన్‌స్పెక్టర్ రౌతు గోపీ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన కేతావత్ బుజ్జి అలియాస్ లక్ష్మి(40) కేశవగిరి హిల్స్ ప్రాంతంలో ఏడేళ్లుగా ఓ ఇంట్లో అద్దెకుంటోంది.. లేబర్ అడ్డా మీద కూలి పనికి వెళ్లేదని చెప్పారు. భర్త రూప్లా పెళ్లయిన ఐదేళ్లకే మృతిచెందాడని, ఆమెకు ఒక కొడుకు ఉన్నాడని, అప్పుడప్పుడు వచ్చి వెళ్తుంటాడన్నారు.

## పోస్టాఫీస్ స్కీంలో రూ.10 లక్షల పెట్టుబడి..




**హైదరాబాద్:** ప్రస్తుత ఆర్థిక ప్రపంచంలో అనేక మంది కూడా తక్కువ సమయంలో పెద్ద మొత్తాలను పొం దాలని చూస్తున్నారు. ఇదే సమయంలో ఇంకొంత మంది మాత్రం ఎలాంటి రిస్క్ లేకుండా చేసిన పెట్టుబడులు డబుల్ కావాలని కోరుకుం టున్నారు. ఇలాంటి వారికి పోస్టాఫీస్ టైం డిపాజిట్ స్కీంబెస్ట్ ఛాయిస్ అని చెప్పవచ్చు. ఈ స్కీంలో మీరు ఇన్వెస్ట్ చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వ హామీతో కూడిన రిస్క్ ఫ్రీ ఇన్వెస్ట్‌మెంట్ సౌకర్యం మీకు లభిస్తుంది. అయితే ఈ స్కీంలో 10 లక్షల రూపాయలు పెట్టుబడి చేస్తే ఎంత కాలంలో డబుల్ అవుతుంది. ఈ పథకం లాభాలు ఏంటనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.పోస్టాఫీస్ టైం డిపాజిట్ స్కీం అనేది ఫిక్స్‌డ్ డిపాజిట్ మాదిరిగా పనిచేస్తుంది. ఇది 1, 2, 3, 5 సంవత్సరాల వరకు ఉంటుంది. ఆ తర్వాత దీని ప్రతి 5 సంవత్సరాలకు పొడిగింపు చేసుకోవచ్చు. దీంతోపాటు వడ్డీ రేటు కూడా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఎప్పటికప్పుడు మారుతూ ఉంటుంది. కానీ ఒకసారి మీరు డిపాజిట్ చేసిన తర్వాత, ఆ కాలానికి ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేటు మాత్రమే మీకు వర్తిస్తుంది. రూ. 10 లక్షలు ఇన్వెస్ట్ చేస్తే..మీరు పోస్టాఫీస్ టైం డిపాజిట్ స్కీంలో రూ. 10 లక్షలు ఇన్వెస్ట్ చేస్తే, ప్రస్తుతం 7.5% వార్షిక వడ్డీ రేటు ప్రకారం మీకు పదేళ్ల తర్వాత రూ.21 లక్షలు లభిస్తాయి. కాంపౌండ్ ఇంట్రెస్ట్ విధానంలో 10 ఏళ్ల తర్వాత ఈ మొత్తం మీకు లభిస్తుంది. దీనికి స్టాక్ మార్కెట్ పెట్టుబడులకు సంబంధం ఉండదు. కాబట్టి మీరు చేసిన పెట్టుబడిని ఎలాంటి రిస్క్ లేకుండా పొందుతారు.

## ఎలుగుబంటి సంచారం.. బిక్కుబిక్కుమంటున్న జనం



**జన్నారం, మే14 :** మంచిర్యాల జిల్లా కవ్వాల పులుల అభయారణ్యం సమీపంలోని విద్యుత్ శాఖ సబ్ స్టేషనులోకి రాత్రి వేళల్లో ఎలుగుబంటి వస్తుండడంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తాజాగా బుధవారం తెల్లవారుజామున ఓ ఎలుగు బంటి స్థానిక విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ లోకి రావడంతో సబ్ స్టేషనులో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు ఆ ఎలుగుబంటిని చూసి అవాక్కై ఆందోళనకు గురయ్యారు. గత వారం రోజులుగా ఓ ఎలుగుబంటి విద్యుత్ శాఖ సబ్ స్టేషన్, జువ్విగూడ, పైడిపల్లి, జింకల పునరుత్పత్తి కేంద్రం సమీపంలో రోడ్డుకు ఇరువైపులా రాత్రి వేళల్లో, వేకువజామున తిరుగుతుందని, తాము ఆ ఎలుగుబంటిని చూశామని పలువురు ప్రజలు తెలిపారు.దీంతో సబ్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్ ఉద్యోగులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటూ రాత్రులు కాలం గడుపుతూ, ఎప్పుడు తెల్లవారుతుందోనని భయంతో వణికిపోతున్నారు. ఎలుగుబంటి ఎప్పుడు వచ్చి దాడి చేస్తుందేమోనని విద్యుత్ ఉద్యోగులు, ప్రజలు మరింత భయాందోళనకు లోనవుతున్నారు. అభయారణ్యానికి విద్యుత్ సబ్ స్టేషన్, ఆయా గ్రామాలు పక్కనే ఉండడంతో వన్యప్రాణులు రాత్రి, తెల్లవారుజాముల్లో సంచరిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయమై స్థానిక అటవీ బీట్ అధికారిణి లాల్బాయిని మధ్యాహ్నం సంప్రదించగా, అడవిలోని వన్యప్రాణులు రాత్రి సంచరిస్తాయన్నారు. ఈ మార్గం రాత్రి, తెల్లవారుజామున ప్రయాణించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. ముఖ్యంగా ఈ ప్రాంతానికి నడక కోసం వచ్చే ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు

## కిల్లర్ టైగర్ చిక్కింది బోనులో బంధించి చంద్రపూర్‌కు తరలింపు



**ఉమ్మడి ఆదిలాబాద్ :** తెలంగాణ సరిహద్దుల్లోని చంద్రపూర్ జిల్లాలో నాలుగు రోజుల వ్యవధిలోనే ఐదుగురిపై పంజా విసిరి పొట్టన పెట్టుకున్న కిల్లర్ టైగర్ ను ఎట్టకేలకు రెస్క్యూ టీం వలపన్ని పట్టుకుంది. చంద్రపూర్ అటవీ ప్రాంతంలో వరుస దాడులతో హడలెత్తిస్తూ అటవీ శివారు గ్రామాల ప్రజలకు కునుకు లేకుండా చేస్తున్న పెద్దపులి జాడ కోసం ప్రత్యేక అటవీ సిబ్బంది గత మూడు రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగించింది. చంద్రపూర్ జిల్లా డోంగర్ గావ్ అటవీ ప్రాంతంలో పెద్దపులి కదలికలను పసిగట్టిన సిబ్బంది ప్రత్యేక బోను ఏర్పాటు చేసి మత్తు ఇంజక్షన్ ఇచ్చి స్పృహ లేకుండా చేశారు. అనంతరం చంద్రపూర్ జిల్లా కేంద్రంలోని ప్రత్యేక సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు అటవీ క్షేత్రాధికారి విశాల్ సాల్కర్ తెలిపారు. ఈ పెద్దపులి తన పిల్లలతో కలిసి ముగ్గురు మహిళలపై దాడి చేసి హతమార్చినట్లు అధికారులు నిర్ధారించారు. పెద్దపులి పిల్లల జాడ కోసం గాలిస్తున్నామని తెలిపారు.వరుస దాడులతో భయం భయం..చంద్రపూర్ జిల్లా సరిహద్దుల్లో అడవికి వెళ్లిన తునికాకు కూలీలపై పెద్దపులి దాడిచేసిన ఘటన సరిహద్దు అటవీ ప్రాంతంలో అలజడి రేపింది. పులుల అభయారణ్యంలోకి కూలీలు వెళ్లవద్దని తునికాకు సేకరణ కూడా నిలిపివేశామని అటవీ అధికారులు విధించారు. అయితే పెద్ద పులుల సంచారం పెరగడంతో ఆదివాసీ గిరిజన పల్లెల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

ఫలించిన రెస్క్యూ ఆపరేషన్ఐదుగురు తునికాకు కూలీలను హతమార్చిన పెద్దపులి బోనులో చిక్కడంతో అటవీ అధికారులు రెస్క్యూ ఆపరేషన్ ఫలించింది. దీంతో ఆదివాసీ కూలీలు, సామాన్య ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈనెల 10న చంద్రపూర్ జిల్లా సిందెవాహి తాలూకా మెండమాల గ్రామానికి చెందిన తునికాకు కూలీలపై పంజా విసిరి ముగ్గురు మహిళలను పొట్టన పెట్టుకున్న విషయం తెలిసిందే. చార్గావ్ అటవీ క్షేత్ర పరిధిలోని ఓ చెరువు సమీపంలో కొంత చౌదరి (65), శుభాంగి చౌదరి (28), రేఖాసిండే (51) అనే ముగ్గురు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. మరుసటి రోజు 11న మూల్ తాలుకా నాగోడ గ్రామానికి చెందిన విమల షిండే (64) అనే మహిళపై దాడి చేసి పులి హతమార్చింది. వరుస దాడులతో హడలెత్తించిన మ్యాన్ ఈటర్ ను పట్టుకునేందుకు రెస్క్యూ ఆపరేషన్ చేయగా ఒక బోనులోకి దూరి పెద్దపులి చిక్కింది.

## సోఫియా ఖురేషీని అలా చూడటం ఏమిటి మంత్రివర్యా



**మధ్యప్రదేశ్:**కలలో కూడా కొందరు గురించి తప్పుగా అనుకోకూడదు. ఒకవేళ అనుకుంటే అంతకు మించిన పాపం మరొకటి ఉండదు. క్రమశిక్షణకు మారుపేరుగా.. దేశ భక్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే వారిని ఉద్దేశించి పల్లెత్తు మాట అన్నా అది పెద్ద తప్పే అవుతుంది. అందులోనా కీలక స్థానాల్లో ఉన్న వారు మరింత ఒళ్లు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఎవరేం చెప్పినా.. ఈ దేశంలో అన్ని మతాల వారు ఉండాల్సిందే. అప్పుడే భారతదేశం అవుతుంది. సనాతన ధర్మాన్ని అభిమానించి.. ఆరాధించే వారు ఎవరైనా సరే ఇందుకు ఒప్పుకుం టారు.ఎందుకంటే హిందూ సనాతన ధర్మం ఎప్పుడూ అన్య మతాల్ని ద్వేషించలేదు. అకారణంగా నిందించలేదు. ఆ సంస్కారం హిందూ సనాతన ధర్మానిది. అందరికి తగినంత స్వేచ్ఛను ఇచ్చిందన్నది నిజం. అలాంటి గొప్ప ధర్మాన్ని పరిమిత దృక్పథంతో చూస్తూ.. తప్పుడు వ్యాఖ్యలు చేయటం తప్పు అవుతుంది. ఇదంతా ఎందుకంటే మధ్యప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా చేసిన ఘన కార్యం కారణంగానే.తాజాగా ఆయన మాట్లాడుతూ చేసిన ఒక వ్యాఖ్య వివాదాస్పదంగా మారటమే కాదు.. ఆయన వ్యాఖ్యలు విన్న ప్రతి ఒక్కరు తిట్టిపోస్తున్నారు. పాకిస్తాన్ తో జరిగిన పోరుకు సంబంధించిన వివరాల్ని మీడియాకు అందజేసిన వీర నారీమణుల్లో సోఫియా ఖురేషీ ఒకరు. ఆమెను మతం కోణంలో చూడటం మధ్యప్రదేశ్ మంత్రి చేసిన ఘోర తప్పిదం. 'ఉగ్రవాదులు మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచేసి వితంతువుల్ని చేశారు. ఉగ్రవాదుల మతానికి చెందిన సోదరిని.. సైనిక విమానంలో మోడీజీ పాక్ కు పంపించి పాఠం నేర్పించారు' అంటూ నోరు పారేసుకున్నారు.ఈ వ్యాఖ్యలు విన్న వారెవరూ ఆయనో బాధ్యత కలిగిన మంత్రిగా భావించరు. ఆయన వ్యాఖ్యలు పెనుదుమారంగా మారాయి. ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్న వేళ.. మధ్యప్రదేశ్ రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఆయన్ను పిలిచి చివాట్లు పెట్టింది. దీంతో తన తప్పును తెలుసుకున్న సదరు మంత్రి.. తాను చేసిన వ్యాఖ్యలు ఎవరినైనా నొప్పిస్తే పదిసార్లు క్షమాపణలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.ఉగ్రవాదుల దుశ్చర్యలతో తన మనసు వికలమై అలాంటి వ్యాఖ్యలు చేసినట్లుగా పేర్కొన్నారు. కులాలకు.. మతాలకు అతీతంగా ఖురేషీ చేసిన సేవలకు తాను సెల్యూట్ చేస్తున్నట్లుగా షా స్పష్టం చేశారు. అయినా.. సోఫియా ఖురేషీ లాంటి వారికి మతాన్ని అంటకట్టటానికి మించిన దుర్మార్గం మరొకటి ఉండదు. ఇలాంటి తప్పులు తమ నేతలతో జరగకుండా బీజేపీ అధినాయకత్వం జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## దేశంలో ట్రంప్ టవర్స్ మరో పెను సంచలనం

**అమెరికా:**గురుగ్రామ్ రియల్ ఎస్టేట్ మార్కెట్లో సరికొత్త సంచలనం నమోదైంది. నగరంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెండవ ట్రంప్ టవర్స్ ప్రాజెక్ట్, ఆరంభించిన మొదటి రోజే పూర్తిగా అమ్ముడై రికార్డు సృష్టించింది. ఈ మెగా సేల్ ద్వారా డెవలపర్లు స్మార్ట్‌వరల్డ్, ట్రైబెకా ఏకంగా 3,250 కోట్ల అమ్మకాలు సాధించారు. స్మార్ట్‌వరల్డ్ నిర్మాణం, అభివృద్ధి, కస్టమర్ అనుభవాన్ని పర్యవేక్షిస్తుంది. ట్రైబెకా డిజైన్, మార్కెటింగ్, విక్రయాలు, నాణ్యత నియంత్రణ.. భారతదేశంలో ట్రంప్ బ్రాండ్ యొక్క ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరిస్తుంది.

భారతదేశంలో ట్రంప్ బ్రాండ్: ఇది గురుగ్రామ్‌లో రెండవ ట్రంప్-బ్రాండెడ్ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్. భారతదేశంలో ఆరవది. భారతదేశం ప్రస్తుతం అమెరికా వెలుపల ట్రంప్ బ్రాండ్‌కు అతిపెద్ద మార్కెట్‌గా అవతరించింది.- విక్రయానికి కారణాలు:ఈ అద్భుతమైన విక్రయం గురుగ్రామ్‌లో విలాసవంతమైన రియల్ ఎస్టేట్ పట్ల పెరుగుతున్న ఆకాంక్షను.. ట్రంప్ బ్రాండ్ పట్ల ఉన్న బలమైన ఆకర్షణను స్పష్టంగా తెలియజేస్తుంది. ముఖ్యంగా అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు ,ప్రవాస భారతీయుల నుండి అల్ట్రా-ప్రీమియం బ్రాండెడ్ నివాసాలకు భారీ డిమాండ్ ఉంది. అత్యాధునిక సౌకర్యాలు, విశిష్టమైన డిజైన్ , ట్రంప్ బ్రాండ్ యొక్క ప్రపంచవ్యాప్త ప్రతిష్ట




ఈ ప్రాజెక్ట్ విజయానికి దోహదపడ్డాయి.స్మార్ట్‌వరల్డ్ డెవలపర్స్ వ్యవస్థాపకుడు పంకజ్ బన్సాల్ మాట్లాడుతూ "ట్రంప్ రెసిడెన్సెస్ పట్ల అసాధారణ స్పందన భారతదేశంలో ప్రపంచ స్థాయి జీవనశైలి పట్ల ఉన్న ఆకాంక్షకు నిదర్శనం" అని పేర్కొన్నారు. ట్రైబెకా డెవలపర్స్ వ్యవస్థాపకుడు కల్పేష్ మెహతా మాట్లాడుతూ "ఈ ప్రారంభం ట్రంప్ బ్రాండ్ యొక్క అద్భుతమైన ఆకర్షణను భారతదేశంలోని అత్యంత వివేకం గల కొనుగోలుదారులతో ఇది ఎంత లోతుగా ప్రతిధ్వనిస్తుందో రుజువు చేస్తుంది. మొదటి రోజే 3,250 కోట్ల అమ్మకాలు సాధించడం దేశంలోనే అతిపెద్ద లగ్జరీ డీల్స్‌లో ఒకటిగా నిలుస్తుంది" అని అన్నారు.- గురుగ్రామ్ లగ్జరీ రియల్ ఎస్టేట్ మార్కెట్ బలోపేతం: ఈ ప్రాజెక్ట్ విజయం గురుగ్రామ్‌ను హై-ఎండ్ జీవనశైలికి కేంద్రంగా మరింత బలోపేతం చేస్తుంది. మెరుగైన మౌలిక సదుపాయాలు, వేగంగా అభివృద్ధి చెందుతున్న వాణిజ్య కేంద్రాలు ఉన్నత జీవన ప్రమాణాలు గురుగ్రామ్‌ను విలాసవంతమైన గృహ కొనుగోలుదారులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారుస్తున్నాయి. డిమాండ్‌కు తగిన సరఫరా లేకపోవడం కూడా ధరల పెరుగుదలకు ఇలాంటి ప్రాజెక్టులకు భారీ స్పందనకు ఒక కారణం అని విశ్లేషకులు భావిస్తున్నారు.ఉత్తర భారతదేశంలో ట్రంప్ బ్రాండ్‌తో నిర్మించిన రెండవ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ ఇది. మొదటి ప్రాజెక్ట్, ట్రంప్ టవర్స్ ఢిల్లీ ఎన్‌సిఆర్, కూడా గురుగ్రామ్‌లోనే ఉంది. ఇది 2018లో ప్రారంభించబడింది. ఇప్పటికే పూర్తిగా అమ్ముడైంది. దీని డెలివరీ ఈ నెలాఖరులోగా జరగనుంది. మొదటి ప్రాజెక్ట్ విజయం కూడా రెండవ ప్రాజెక్ట్‌పై కొనుగోలుదారుల నమ్మకాన్ని పెంచింది.మొత్తంగా గురుగ్రామ్‌లోని రెండవ ట్రంప్ టవర్స్ ప్రాజెక్ట్ ప్రారంభించిన రోజే పూర్తిగా అమ్ముడవడం భారతీయ లగ్జరీ రియల్ ఎస్టేట్ మార్కెట్ యొక్క బలాన్ని.. సంపన్న కొనుగోలుదారుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ భావిస్తున్నారు.

## అదే పని మళ్లీ చేస్తే.. ప్రపంచ పటంలో పాక్ ఉండదు..




**మధ్యప్రదేశ్ :**మిగిలిన సంగతులు ఎలా ఉన్నా.. మోడీ మంత్రివర్గంలోని కేంద్ర మంత్రులు ఒక అంశాన్ని మాత్రం తూచా తప్పకుండా పాటిస్తారు. విషయం ఏదైనా.. అంశం మరేదైనా.. స్పందించే విషయంలో ఆచితూచి అన్నట్లు వ్యవహరిస్తారు. స్వతంత్రంగా.. స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోవటానికి ఇష్టపడరు. తమ మనసులోని మాటల్ని వెల్లడించేందుకు సంకోచిస్తారు.ఇందుకు గడ్కరీ ఒక్కరు మాత్రమే మినహాయింపుగా చెప్పాలి. మోడీ.. అమిత్ షా ఇద్దరిని విడదీసి చూడలేం కాబట్టి.. ఆ ఇద్దరిని వదిలేస్తే.. మిగిలిన కేంద్రమంత్రులు నోరు విప్పేందుకు.. ఆయా అంశాల మీద మాట్లాడేందుకు ఆసక్తి చూపరు.భారత్ – పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల మీద కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తప్పించి ఇంకెవరూ మాట్లాడటం కనిపించదు. రాజ నాథ్ సింగ్ కూడా రక్షణ మంత్రి కావటంతోనే మాట్లాడారని చెప్పాలి. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన నేపథ్యంలో.. పరిస్థితులు నెమ్మదిగా యాధావిధిగా మారుతున్న సందర్భంలో కేంద్ర మంత్రి ఒకరు స్పందించిన తీరు ఆసక్తికరంగా మారింది.రోటీన్ కు భిన్నంగా చోటు చేసుకున్న ఈ ఉదంతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్. గతంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా వ్యవహరించిన ఆయన.. తాజాగా మాట్లాడుతూ కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్తాన్ మరోసారి ఉల్లంఘిస్తే ప్రపంచ పటంలో తన ఉనికిని కోల్పోతుందని హెచ్చరించారు. పాక్ అహంకారాన్ని ప్రపంచ దేశాల నేతలు సైతం ఎండగడుతున్నట్లుగా పేర్కొన్నారు.ఛత్తీస్ గఢ్ లోని అంబికాపూర్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మోర్ అవాస్ మోర్ అధికార్ కార్యక్రమానికి హాజరైన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన.. పహల్గాం ఉగ్రఘటనకు వ్యతిరేకంగా ఆపరేషన్ సిందూర్ తో భారత సైన్యం పాక్ కు గట్టిగా బదులిచ్చినట్లుగా పేర్కొన్నారు. "మన ఆడబిడ్డల సిందూరాన్ని తుడిచిన వాడి నట్టింటికి వెళ్లి నాశనం చేయటం దేశ శౌర్యానికి ప్రతీక. భారత్ ఎవరితోనూ గొడవలు పెట్టుకోదు.

## ఊచకోతను గుర్తుకు తెచ్చేలా మైక్రోసాఫ్ట్ లేఆఫ్ లు

**హైదరాబాద్:** సాంకేతికత పెరిగే కొద్దీ.. మానవ వనరుల్ని తక్కువగా వినియోగించి మెషిన్లతో పని చేయించటం ఎక్కువ చేయటం చూస్తున్నదే. ఇందులో భాగంగా ఉద్యోగుల్లో కోత పెట్టే దిశగా కంపెనీలు అడుగులు వేస్తుంటాయి. తాజాగా దిగ్గజ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ మరోసారి ఉద్యోగుల లేఆఫ్ ఊచకోతకు సిద్ధమవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సిబ్బందిలో కొందరిపై వేటు వేసేందుకు ప్లాన్ చేసింది. తాజా నిర్ణయం వేలాది మంది ఉద్యోగులపై ప్రభావాన్ని చూపుతుందని చెబుతున్నారు.ఈ లేఆఫ్ ల సందర్భంగా రెండేళ్ల క్రితం అంటే.. 2023లో భారీగా లేఆఫ్ లను ప్రకటించటం.. దాదాపు పది వేల మంది ఉద్యోగుల్ని తొలగించటం తెలిసిందే. మైక్రోసాఫ్ట్ లో అతి పెద్ద లేఆఫ్ అదే అన్న విషయం అప్పట్లో పెద్ద ఎత్తున చర్చ నడిచింది. తాజా లేఆఫ్ లు.. 2023 తర్వాత చేపట్టే రెండో అతి పెద్ద లేఆఫ్ గా అభివర్ణిస్తున్నారు.సంస్థ వర్గాల నుంచి అందుతున్న అనధికార సమాచారం ప్రకారం ఈసారి లేఆఫ్ లు 3 శాతం వరకు




ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ ఉద్యోగులు 2.28 లక్షల మంది ఉంటారని అంచనా. ఇందులో కనిష్ఠంగా మూడు శాతం ఉద్యోగాల మీద కోత పెట్టేందుకు వీలుగా ప్లాన్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. మార్కెట్ లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు వీలుగా సంస్థాగతంగా ఎప్పటికప్పుడు మార్పులు చేయటం మామూలే అని.. అలాంటి పనే తాజాగా జరుగుతున్నట్లుగా చెబుతున్నారు. ఇటీవల కాలంలో సంస్థ ఏదైనా.. తాను ఎదిగే కొద్దీ.. ఖర్చుల మీద కత్తి దూసే ధోరణి పెరుగుతోంది. ఖర్చుల కోత అన్నంతనే ఉద్యోగుల్ని తీసేయటం ఒక అలవాటుగా మారుతోంది. ఇందుకు దిగ్గజ టెక్ సంస్థలైన మైక్రోసాఫ్ట్.. గూగుల లాంటివి కూడా మినహాయింపు కాకుండా పోతున్నాయి.మైక్రోసాఫ్ట్ తాజా నిర్ణయంతో మధ్యస్థ స్థాయి మేనేజ్ మెంట్ ఉద్యోగులపై అధిక ప్రభావం పడుతుందని చెబుతన్నారు. నిజానికి ఇప్పటికే ఈ ఏడాది జనవరిలో పని తీరు ఆధారంగా కొంతమందిపై వేటు వేసింది సంస్థ. అయితే.. తాజాగా అమలు చేస్తున్న లేఆఫ్ లు.. ఉద్యోగుల పనితీరుతో సంబంధం లేదని చెబుతున్నారు. మైక్రోసాఫ్ట్ మొదలు పెట్టిన తాజా లేఆఫ్ ల ఊచకోత రానున్న రోజుల్లో మరిన్ని కంపెనీలు ఇదే తరహా బాట పట్టొచ్చన్న వినిపిస్తోంది.

## హత్యకేసులో టీడీపీ ఎమ్మెల్యే సోదరుడు అరెస్ట్

**చిప్పగిరి:**'రాజకీయం, రౌడీయిజం ఒక్కటి కాదురోరేర్'... ఒక సినిమాలోని డైలాగ్. కాకపోతే రెండు అవి భక్త కవలలు అనేది చాలామంది అనుభ వజ్ఞుల అనుభవం! ఈ క్రమంలో తాజాగా ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి, ఎమ్మార్పీఎస్ రాయ లసీమ జిల్లాల అధ్యక్షుడు చిప్పగిరి లక్ష్మీనా రాయణ హత్య కేసులో టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు, గుమ్మనూరు నారాయణను పోలీసులు అరెస్ట్ చేశారు.అవును... హత్యకేసులో ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణను మంగ ళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. స్వగ్రామం చిప్పగిరి మండలం, గుమ్మనూరు గ్రామంలోని ఇంట్లో నారాయణ ఉన్నారనే పక్కా సమాచారంతో ఈస్పీ హుసేన్ పీరా, పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో భారీఎత్తున పోలీసు బలగాలు గుమ్మనూరు చేరుకొని అరెస్ట్ చేశారు.




కాగా... కాంగ్రెస్ నేత చిప్పగిరి లక్ష్మీనారాయణ గుంతకల్లులో పనులు ముగించుకొని తన వాహనంలో స్వగ్రామం చిప్పగిరికి బయలుదేరగా.. గుంతకల్లు శివారులో రిల్వే గేటు వద్ద పక్కా ప్రణాళికతో.. టిప్పర్ తో ఢీకొట్టి, ఆ వెంటనే మారణాయుధాలతో అతిదారుణంగా హతమార్చిన సంగతి తెలిసిందే.లక్ష్మీనారాయణ 2007 నవంబర్ 18న జరిగిన కర్నూలు జిల్లా కీలక టీడీపీ నేత, కేడీసీసీబీ మాజీ చైర్మన్ వైెంకుంత శ్రీరాములు, ఆయన సతీమణి శకుంతలమ్మ దంపతుల జంట హత్య కేసులో ఏడో నిందితుడిగా ఉన్నారు. అయితే.. ఈ కేసును న్యాయస్థానం కొట్టివేసింది. ఈ నేపథ్యంలో దీనికి ప్రతీకారంగానే ఈ హత్య జరిగి ఉంటుందని భావిస్తున్నారు!అయితే... గుంతకల్లు టౌన్ లోని ఓ భూమి విషయంలో లక్ష్మీనారాయణకు, గుంతకల్లుకు చెందిన గౌసియాబేగం మధ్య విభేదాలు తలెత్తడంతో.. గౌసీయా ఈ హత్య చేయించారని పోలీసులు దర్యాప్తులో తేలింది. దీంతో.. గైసీయాతోపాటు ఆమె పెద్దన్న, సైభాగ్య, రాజేష్ లతో పాటు మరో ఆరుగురుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అట్టారి-వాఘా సరిహద్దు వద్ద కంటతడి పెట్టించే దృశ్యం



**న్యూఢిల్లీ :**గత నెల 23వ తేదీన పొరపాటున అంతర్జాతీయ సరిహద్దు దాటి పాకిస్తాన్ రేంజర్ల చేతికి చిక్కిన బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) కానిస్టేబుల్ పూర్ణం కుమార్ షా ఎట్టకేలకు స్వదేశానికి తిరిగి వచ్చారు. బుధవారం ఉదయం అట్టారి-వాఘా సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్ అధికారులు ఆయనను క్షేమంగా స్వీకరించారు. ఈ పరిణామం నెల రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెర దించింది. బీఎస్ఎఫ్ ప్రతినిధి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాకిస్థాన్ రేంజర్స్‌తో క్రమం తప్పకుండా నిర్వహించిన ఫ్లాగ్ మీటింగ్‌లు, ఇతర దౌత్యపరమైన కమ్యూనికేషన్ ఛానెళ్ల ద్వారా బీఎస్ఎఫ్ చేసిన అవిశ్రాంత ప్రయత్నాలే పూర్ణం కుమార్ షా తిరిగి రావడానికి కారణమయ్యాయని స్పష్టం చేశారు. అయితే, ఈ ప్రక్రియ ఎంత క్లిష్టంగా సాగిందో ఊహించడం కష్టమే.పూర్ణం కుమార్ షా తండ్రి భోలా నాథ్ షా, తన కుమారుడు తిరిగి వస్తున్నాడనే సమాచారం అందుకున్న తర్వాత భావోద్వేగానికి గురయ్యారు. "నిన్న రాత్రి కొంతమంది సీనియర్ అధికారులు మాకు ఫోన్ చేసి ఈ శుభవార్త చెప్పారు. అతను విడుదల కాబోతున్నాడని తెలిపారు. అయితే, మాకు ఇంకా అధికారికంగా లిఖితపూర్వక సమాచారం అందాల్సి ఉంది" అని ఆయన అన్నారు. కుమారుడు క్షేమంగా తిరిగి వస్తున్నాడనే వార్త ఆయనకు ఎంతో ఊరటనిచ్చింది.ఈ ఘటన ఏప్రిల్ 23న జరిగింది. పూర్ణం కుమార్ షా పంజాబ్‌లోని ఇండో-పాకిస్తాన్ సరిహద్దులోని ఫిరోజ్‌పూర్ జిల్లాలో విధులు నిర్వహిస్తుండగా, సరిహద్దు సమీపంలోని పొలాల్లో పనిచేస్తున్న భారతీయ రైతులకు సహాయం చేస్తుండగా అనుకోకుండా పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లారు. అప్రమత్తమైన పాకిస్థాన్ రేంజర్స్ వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన జరిగిన తొలినాళ్లలో, సరిహద్దులో ఉన్న పాకిస్థాన్ రేంజర్స్ అధికారులు బీఎస్ఎఫ్ అధికారులతో ఫ్లాగ్ మీటింగ్‌లకు హాజరయ్యారు. అయితే, సరిహద్దులోని వివిధ ప్రాంతాల్లో ఇరు దేశాల సైనికుల మధ్య కాల్పులు చోటుచేసుకోవడంతో, అన్ని స్థాయిల్లో కమ్యూనికేషన్ పూర్తిగా కట్ అయింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా బీఎస్ఎఫ్ తన ప్రయత్నాలను విరమించకుండా నిరంతరం పాకిస్థాన్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉంది.పూర్ణం కుమార్ షా పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీకి చెందినవారు. ఆయన ఏప్రిల్ 10 నుంచి ఇండో-పంజాబ్ సరిహద్దులో ఒక ప్రత్యేక బృందంతో విధులు నిర్వహిస్తున్నారు. సరిహద్దు దాటిన సమయంలో ఆయన తన అధికారిక యూనిఫామ్‌లో ఉన్నారు. ఇది కూడా ఆయన పొరపాటున సరిహద్దు దాటారనడానికి ఒక కారణం కావచ్చు. ఈ ఘటన రెండు దేశాల మధ్య నెలకొన్న సున్నితమైన సంబంధాలను మరోసారి గుర్తు చేసింది. సరిహద్దుల్లో పొరపాటున జరిగే ఇలాంటి ఘటనలు ఒక్కోసారి తీవ్రమైన పరిణామాలకు దారితీసే అవకాశం ఉంటుంది. అయితే, ఈ విషయంలో ఇరు దేశాల సరిహద్దు భద్రతా దళాలు సంయమనం పాటించడం, దౌత్యపరమైన మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించడం సాను కూల పరిణామం.ఖపూర్ణం కుమార్ షా తిరిగి రావడం భారత ప్రభుత్వం, బీఎస్ఎఫ్ నిరంతర ప్రయత్నాలకు ఫలితంగా చూడ వచ్చు. అయితే, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఇరు దేశాలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. సరిహద్దు నిర్వహణలో మరింత జాగ్రత్తలు తీసుకోవడం, నివారించవచ్చు.

# భగవద్గీతపై ఒట్టేసి.. కెనడా విదేశాంగమంత్రిగా అనితా ఆనంద్ ప్రమాణం



**కెనడా:**కెనడాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో లిబరల్ పార్టీ విజయం సాధించింది. ఈ నేపథ్యంలో భారత సంతతికి చెందిన ఎంపీ అనితా ఆనంద్ కెనడా విదేశాంగ మంత్రిగా నియమితుల య్యారు. నూతన ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మార్క్ కార్నీ తన మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించి, కీలకమైన విదేశాంగ వ్యవహారాల పోర్ట్‌ఫోలియోను అనితా ఆనంద్‌కు అప్పగించారు. గతంలో కెనడా రక్షణ మంత్రిగా పనిచేసిన ఆనంద్, పవిత్ర హిందూ గ్రంథమైన భగవద్గీతపై చేయిపెట్టి ప్రమాణ స్వీకారం చేయడం విశేషం. కెనడా విదేశాంగ మంత్రి పదవిని చేపట్టిన తొలి హిందూ మహిళగా ఆమె నిలిచారు. ఈమె స్థానంలో గతంలో విదేశాంగ మంత్రిగా ఉన్న మెలోనీ జోలీ పరిశ్రమల పోర్ట్‌ఫోలియోకు మారారు.అనితా ఆనంద్ 1967 మే 20న నోవా స్కోటియాలోని కెంట్‌విల్లేలో జన్మించారు. ఆమె వయసు 57 సంవత్సరాలు. ఆమె తల్లిదండ్రులు ఇద్దరూ వైద్యులే, వారు 1960ల ప్రారంభంలో భారతదేశం నుండి కెనడాకు వలస వెళ్లారు. ఆమె తండ్రి, సుందరం వివేక్ ఆనంద్, తమిళనాడుకు చెందిన జనరల్ సర్జన్, తల్లి సరోజ్ దౌలత్‌రామ్ పంజాబ్‌కు చెందిన అనస్థీషియాలజిస్ట్. అనిత వారి ముగ్గురు కుమార్తెలలో పెద్దదిబీ ఆమె సోదరీమణులు గీత , సోనియా.అనితా ఆనంద్ అత్యంత విద్యావంతురాలు. న్యాయశాస్త్రంలో బలమైన అకడమిక్ నేప థ్యం కలిగి ఉంది. ఆమె డల్హౌసీ విశ్వవిద్యాలయం, టొరంటో విశ్వవిద్యాలయం , ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంతో సహా ప్రతిష్టాత్మక విద్యాసంస్థలలో ఉన్నత విద్యను అభ్యసించింది. రాజకీయాల్లోకి రాకముందు, ఆమె యేల్ , టొరంటో విశ్వవిద్యాలయం వంటి వాటిలో లా ప్రొఫె సర్‌గా విశిష్ట వృత్తిని కలిగి ఉంది, ఆర్థిక మార్కెట్ల నియంత్రణ, కార్పొరేట్ గవర్నె న్స్‌లో ప్రత్యేకత సాధించింది. ఆమె ఆర్థిక నియంత్రణ, కార్పొ ్రరేట్ గవర్నెన్స్‌లో నిపుణురాలు కూడా.ఆమె కెనడియన్ న్యాయవాది, వ్యాపారవేత్త అయిన జాన్ నోల్టన్‌ను వివాహం చేసుకుంది. వారికి నలుగురు పిల్లలు ఉన్నారు.

రాజకీయ ప్రస్థానం:అనితా ఆనంద్ 2019లో రాజకీయాల్లోకి ప్రవేశించి, అంటారియోలోని ఓక్విల్లే నియోజకవర్గం నుండి లిబరల్ పార్టీ అభ్యర్థిగా ఫెడరల్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఎన్నికైన వెంటనే, అప్పటి ప్రధాని జస్టిన్ ట్రూడో ఆమెను క్యాబినెట్‌లోకి తీసుకున్నారు. 2019 నుండి 2021 వరకు, ఆమె ప్రజా సేవల , సేకరణల మంత్రిగా పనిచేశారు, కోవిడ్-19 మహమ్మారి సమయంలో కెనడాకు వ్యాక్సిన్లు , వ్యక్తిగత రక్షణ పరికరాల సేకరణలో కీలక పాత్ర పోషించారు. ఆ తరువాత, ఆమె రెండేళ్లపాటు జాతీయ రక్షణ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. రక్షణ మంత్రిగా, ఆమె ఉక్రెయిన్‌కు ఆర్థిక , సైనిక సహాయం అందించడంలో, అలాగే కెనడియన్ సాయుధ దళాలలో సాంస్కృతిక సమస్యలు , లైంగిక దుష్ప్రవర్తనను పరిష్కరించడానికి గణనీయమైన సంస్కరణలను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు, దీనికి గాను ఆమె విస్తృత ప్రశంసలు.. అనేక పురస్కారాలు అందుకున్నారు. 2023 మధ్యలో, ఆమెను ట్రెజరీ బోర్డుకు మార్చారు. అయితే, సెప్టెంబర్ 2024లో, ఆమె రవాణా ,అంతర్గత వాణిజ్య మంత్రిగా నియమితులయ్యారు.ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేసినప్పుడు, లిబరల్ పార్టీ నాయకత్వ రేసులో అనితా ఆనంద్ పేరు కూడా వినిపించింది. అయితే, ఆ తరువాత ఆమె తాను ప్రధాని పదవికి పోటీ చేయడం లేదని ప్రకటించారు.విదేశాంగ మంత్రిగా ఆమె నియామకం, ఇటీవల కొంత ప్రతిష్టంభన ఏర్పడిన భారతదేశం - కెనడా మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ఒక సానుకూల చర్యగా చాలామంది భావిస్తున్నారు. ఆమె భారతీయ వారసత్వం, వివిధ మంత్రిత్వ శాఖలలో ఆమె గత అనుభవం కెనడా విదేశాంగ విధానానికి కొత్త దృక్పథాన్ని తీసుకువస్తాయని ఆశిస్తున్నారు

# ఎమ్మెల్సీలు పోయినా వైసీపీ బేఫికర్



**అమరావతి :**ఏ రాజకీయ పార్టీకైనా తమ పార్టీ నుంచి సాధారణ కార్యకర్త వెళ్ళినా ఎంతో కొంత బాధ ఇబ్బంది ఉంటుంది. అయితే ఒక రాజకీయ పార్టీగా సుదీర్ఘ కాలం మనుగడులో ఉన్న తెలుగుదేశంతో సమానంగా పదిహేనేళ్ళ వయసు మాత్రమే ఉన్న వైసీపీలో పెద్ద ఎత్తున జంపింగ్స్ జరుగుతున్నాయి. వైసీపీ నుంచి 2014 మొదలుపెడితే ఈ రోజు దాకా వెళ్ళిన వారు ఎంతో మంది.ఆ మాటకు వస్తే పార్టీ పునాదుల నుంచి ఉన్న వారు కూడా గోడ దాటేయడం జరిగింది. బహుశా ఇది మరే పార్టీలో ఇంత రేంజిలో ఉండదేమో అని అంటారు. దానికి కారణం వైసీపీ అధినాయకత్వం అతి విశ్వాసం ధీమా కావచ్చు. దానిని వారు ఆత్మ విశ్వాసంగా చెప్పుకోవచ్చు కూడా. వైసీపీ ఏక శిలా సదృశ్యం . ఒక్కడితోనే ఏర్పడింది. ఇంత దాకా వచ్చింది.మళ్ళీ ఆ ఒక్కడుతోనే నిర్మాణం అవుతుంది అన్నదే ఆ పార్టీ థియరీ. కానీ పార్టీ అన్నాక అందరూ ఉండాలి. నాయకుడి ప్రజాకర్షణ శక్తి ఒక చోదక శక్తిగా పనిచేస్తుంది. గ్రాస్ రూట్ లెవెల్ నుంచి పార్టీ పటిష్టంగా ఉండాలీ అంటే కనుక కచ్చితంగా అందరినీ పార్టీ లైన్ లో ఉంచుకోవాలి. అలాగే పార్టీ కోసం ఉంచుకోవాలి.అయితే వైసీపీలో ఎవరినీ బతిమాలే సీన్ ఉండదు. వారు పోతామంటే సైలెంట్ గా ఓకే అనేస్తారు అని చెబుతారు. అలా చాలా మంది బిగ్ షాట్స్ ని వైసీపీ పోగొట్టుకుంది. ఇక చూస్తే కనుక ఓటమి తరువాత గడచిన పదకొండు నెలల కాలంలో వైసీపీ నుంచి ఎందొరో బయటకు వెళ్ళిపోయారు. ముఖ్యంగా పదవులలో ఉన్న వారు పార్టీ మారడం విశేషమే. రాజ్యసభ సభ్యులు అలా నలుగురు పార్టీ నుంచి బయటకు వచ్చారు.ఇక ఎమ్మెల్సీలుగా ఉన్న వారు కూడా వైసీపీ నుంచి బయటకు వెళ్ళిపోతున్నారు. ఈ ప్రక్రియ అలా కొనసాగుతోంది కూడా. ఆ విధంగా చూస్తే తాజాగా శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్న జకియా ఖానం వైసీపీకి తన పదవికి కూడా రాజీనామా చేసి బీజేపీలో చేరారు. దీని వల్ల వైసీపీకి భారీ షాక్ అని అంతా అంటున్నారు. అయితే వైసీపీ నిబ్బరంగానే ఉంది.ఎందుకంటే ఆమె కంటే ముందు ఒక అయిదురుగు వైసీపీని రాజీనామాలు చేశారు. వారంతా రాజీనామాలు చేసి నెలలు గడుస్తున్నా అవి ఆమోదముద్ర పొందలేదు. ఎందుకంటే శాసనమండలిలో చైర్మన్ గా ఉన్న వారు వైసీపీకి చెందిన కొయ్యే మోషెన్ రాజు. ఆయన వీటి మీద నిర్ణయం తీసుకోవాలి. ఆయన నిర్ణయం ప్రకటించడానికి కాల పరిమితి లేదు. ఆయన విచక్షణాధికారం బట్టి నిర్ణయం ప్రకటించవచ్చు.దాంతో ఈ రాజీనామాలు అక్కడ పెండింగులో ఉన్నాయి. దాంతో టెక్నికల్ గా వారంతా వైసీపీకి చెందిన ఎమ్మెల్సీలుగానే ఉంటారు. వారి రాజీనామాలు ఆమోదం పొందితేనే అవి కూటమికి దక్కుతాయి. మరో రెండేళ్ళకు పైగా మోషెన్ రాజు పదవీ కాలం ఉంది. అందువల్ల వైసీపీకి ఈ రాజీనామాల వల్ల ఇప్పట్లో వచ్చిన ముప్పేమీ లేదు అని అంటున్నారు. సో ఈ రోజున జకియా ఖానం రాజీనామా చేసినా రేపు మరొకరు చేసినా వైసీపీ బేఫికర్ గా ఉండవచ్చు అని అంటున్నారు.మరో వైపు చూస్తే రాజీనామాలు చేసి వెళు _న్న వారు కూడా వైసీపీలోనే ఉన్నత స్థానాలు అందుకున్న వారు తప్ప వారు బయటకు వెళ్ళి ఆ రేంజిలో సాధించేది ఏదీ ఉండదని అంటున్నారు. అదే విధంగా చూసుకుంటే కనుక బలమైన నాయకులు ప్రజాకర్షణ నాయకులు వైసీపీలో జగన్ తరువాత ఆ స్థాయిలో ఎవరూ లేరు అని అంటున్నారు.

# సైబర్ మాఫియా దుర్మార్గాల్ని కళ్లకు కట్టినట్లు చెప్పిన హైదరాబాదీ



**హైదరాబాద్ :**సైబర్ మాఫియా ఎంత దారుణంగా.. దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్న విషయానికి సంబంధించిన వైనం వెలుగు చూడటం తెలిసిందే. టెలీకాలర్ ఉద్యోగం కోసమని వెళ్లి.. సైబర్ మాఫియా చేతిలో పడి.. కిందా మీదా పడి వారి చెర నుంచి తప్పించుకు వచ్చిన హైదరాబాదీ రహ్మత్ ఖాన్. హైదరాబాద్ లోని మాదన్నపేటకు చెందిన ఇతను విదేశాల్లో టెలీకాలర్ ఉద్యోమన్న మాయమాటల్ని నమ్మి మోసం పోవటం తెలిసిందే.తాజాగా తెలంగాణ బ్యూరో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు సైబర్ మాఫియా పని తీరు గురించి వివరించి విస్మయానికి గురయ్యేలా చేశారు. తన పేదరికాన్ని అసరాగా చేసుకున్న కశ్మీర్ కు చెందిన ట్రావెల్ ఏజెంట్ ఆఫీఖీబాబా.. లావోస్ లో టెలికాలర్ ఉద్యోగం ఉందని చెప్పి మోసగించాడని చెప్పారు. చివరకు తాను వెళ్లి సైబర్ మాఫియా చేతుల్లో పడినట్లు చెప్పారు. తనను మోసం చేసిన కశ్మీర్ ట్రావెల్ ఏజెంట్ మీద ఫిర్యాదు చేశారు.పోలీసులకు రహ్మత్ ఖాన్ చెప్పిన విషయాల్ని అతని మాటల్లోనే చదివితే.. "లావోస్ లో టెలికాలర్ జాబ్ ఉందని చెబితే అందుకు అంగీకరించాను. ఇండియా నుంచి బ్యాంకాక్ తీసుకెళ్లారు. ఎయిర్ పోర్టులో బెల్ అనే ఇథోపియన్ నన్నురిసీవ్ చేసుకన్నాడు. పదకొండు గంటల బస్సు ప్రయాణం తర్వాత లావోస్ చేరుకున్నాం. అక్కడ నుంచి గోల్డెన్ ట్రయాంగిల్ కు వెళ్లాం. అక్కడ చైనా వారు నడిపే ఒక సైబర్ కంపెనీలో ఉద్యోగం పేరుతో కాంట్రాక్ట్ మీద సంతకాలు తీసుకున్నారు. ఆ తర్వాత నా పాస్ పోర్టు.. ఫోన్ తీసుకున్నారు. సైబర్ మోసాల మీద పదిహేను రోజులు ట్రైనింగ్ ఇచ్చారు" అని చెప్పారు.ట్రైనింగ్ పూర్తి అయిన చెప్పారన్నారు.

# 24 గంటల్లో దేశాన్ని వీడి వెళ్లిపోవాలంటూ పాక్ అధికారికి భారత్ హుకుం



**న్యూఢిల్లీ :**భారత్ - పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల్ని కాల్పుల విరమణతో ఒక కొలిక్కి తీసుకొచ్చిన అనంతరం చోటు చేసుకున్న కీలక పరిణామంగా దీన్ని చెప్పాలి. భారత్ లో పని చేసే పాక్ హైకమిషన్ కార్యాలయంలోని ఒక ఉద్యోగిపై భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. సదరు అధికారిని 24 గంటల వ్యవధిలో దేశాన్ని విడిచి పెట్టి వెళ్లిపోవాల్సిందిగా సమన్లు జారీ చేసింది. తన దౌత్య కార్యకలాపాలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు సదరు అధికారిని భారత ప్రభుత్వం పర్సనా నాన్ గ్రాటాగా ప్రకటించింది.దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వు మంగళవారం జారీ చేసింది. అసలేం జరిగిందంటే.. భారత్ లోని పాక్ హైకమిషన్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఒక ఉద్యోగి పాక్ సీక్రెట్ సర్వీసు ఐఎస్ఐకు పని చేస్తున్నారని స్పష్టం చేసింది. తన దౌత్య కార్యకలాపాలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తూ.. భారత రహస్యాల్ని పాక్ ఐఎస్ఐ సర్వీ సుకు అందజేస్తున్నట్లుగా పేర్కొంది.ఈ నేపథ్యంలో సదరు అధి కారి 24 గంటల వ్యవధిలో భారత్ ను విడిచి పెట్టి వెళ్లిపో వాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. పాక్ దౌత్య కార్యాల యంలో పని చేసే రెహమాన్ అనే అధికారి దౌత్య అధికారి ముసుగులో గూఢచర్యం చేస్తున్నట్లుగా భారత్ పేర్కొంటూ సమ న్లు జారీ చేసింది. తాజా సమన్లు పాకిస్తాన్ హైకమిషన్ ఛార్జ్ డి అఫైర్స్ కు మే 13న అంటే మంగళవారం ఆదేశాలు జారీ చేసినట్లుగా కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది.

## టీడీపీని కాదని బీజేపీలో చేరిన వైసీపీ ముస్లిం ఎమ్మెల్సీ



**కడప:**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఎంపికై ఆ తర్వాత శాసనమండలి డిప్యూటీ ఛైర్ పర్సన్ కూడా పనిచేసిన జకియా ఖానం అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఇవాళ ఒకే రోజు ఆమె రెండు సంచలనాలు రేపారు. ఇందులో ఒకటి ఇన్నాళ్లూ తాను పనిచేసిన వైసీపీకి ఇప్పుడు అకారణంగా గుడ్ బై చెప్పడం అయితే టీడీపీలో చేరడానికి బదులు బీజేపీలో చేరిపోవడం మరొకటి. దీంతో ఏపీ రాజకీయాల్లో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.వైసీపీ తరపున తొలిసారి ఎమ్మెల్సీ అయిన కడప జిల్లా నేత జకియా ఖానంకు ఆ పార్టీ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ కూడా చేసింది. జగన్ సోషల్ ఇంజనీరింగ్ లో భాగంగా ఆమెకు ఈ పదవి దక్కింది. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే ఆమె వైసీపీకి దూరం కావడం ప్రారంభించారు. అదే సమయంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ను కలిశారు. వారితో సన్నిహితంగా మెలగడం మొదలుపెట్టారు. దీంతో ఆమె టీడీపీలో చేరడం ఖాయమని అంతా భావించారు. కానీ అక్కడే ట్విస్ట్ ఎదురైంది.టీడీపీలో చేరతారని భావించిన మండలి డిప్యూటీ ఛైర్ పర్సన్ జకియా ఖానం ఇవాళ అనూహ్యంగా బీజేపీలో చేరిపోయారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో ఆమె కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. దేశంలో ముస్లిం వర్గాలు బీజేపీకి క్రమంగా దూరమవుతున్న వేళ జకియా ఖానం ఇలా అనూహ్యంగా కాషాయ పార్టీలో చేరడం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ.. బీజేపీ నినాదం సబ్ కే సాత్.. సబ్ కా వికాస్ అన్నారు. తమ పార్టీలో కుల మతాలకు తావు లేదని తెలిపారు. ఇది బీజేపీ మూల సిద్ధాంతం అన్నారు. శాసన మండలి వైస్ ఛైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసి జకియా ఖానమ్ బీజేపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. మైనార్టీలకు బీజేపీపై ఉన్న ప్రేమ,

విశ్వాసం జకియా ఖానమ్ చేరికతో మరోసారి రుజువైందన్నారు.మరోవైపు జకియా ఖానం ఇలా టీడీపీని కాదని బీజేపీలో చేరడం వెనుక కూటమి వ్యూహాలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కడప జిల్లాకు చెందిన ఈ ముస్లిం ఎమ్మెల్సీని తమవైపుకు తిప్పుకోవడం ద్వారా బీజేపీ ముస్లింలకు వ్యతిరేకం కాదన్న సంకేతాలు పంపడం కాషాయ పార్టీ ఉద్దేశంగా కనిపిస్తోంది. ఎలాగో మండలి డిప్యూటీ ఛైర్మన్ పదవీకాలం ముగుస్తున్న తరుణంలో బీజేపీకి ఆ పదవి ఇచ్చేందుకు వీలుగా జకియా ఖానంను ఇలా తమ పార్టీలో చేర్చుకున్నట్లు కనిపిస్తోంది.

## విజయవాడ, విశాఖ మెట్రో ప్రాజెక్టులకు మరో గుడ్ న్యూస్



**విశాఖ:**ఏపీలోని రెండు కీలక నగరాలు విజయ వాడ, విశాఖలో మెట్రో రైల్ ప్రాజెక్టులు నిర్మించేందుకు కూటమి సర్కార్ చేస్తున్న ప్రయత్నాలకు ఊతం లభిస్తోంది. ఇప్పటికే ఈ రెండు ప్రాజెక్టుల డీపీఆర్ లు సిద్ధం చేసే ప్రక్రియతో పాటు టెండర్ల ప్రక్రియకూ రంగం సిద్ధమవుతుండగా.. ఇప్పుడు వీటికి మరో గుడ్ న్యూస్ అందింది. దీంతో ఇవాళ ఏపీ మెట్రో రైల్ కార్పోరేషన్ లిమిటెడ్ కీలక ప్రకటన చేసింది.విజయవాడ,విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్ లకు రుణాలు ఇచ్చేందుకు పలు విదేశీ బ్యాంకులు ముందుకొస్తున్నట్లు ఏపీ మెట్రో రైల్ కార్పోరేషన్ లిమిటెడ్ ఇవాళ ప్రకటించింది. ఈ మేరకు బ్యాంకు ప్రతినిధులతో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్టారెడ్డి సమావేశం అయ్యారు. ఇందులో ఏపీలో మెట్రో ప్రాజెక్టులకు రుణాలు ఇచ్చేందుకు జైకా,ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఆసక్తి చూపినట్లు ఆయన తెలిపారు.విజయవాడలో ప్రతిపాదిత మెట్రో కారిడార్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన బ్యాంకు ప్రతినిధులు.. దీనిపై ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. విజయవాడతో పాటు విశాఖలో నిర్మించే రెండు మెట్రో ప్రాజెక్ట్ లకు అయ్యే వ్యయంలో 12000 కోట్లు రుణం అవసరం అవుతుందని అంచనా వేశారు. ఇందులో విశాఖ మెట్రోకు 6100 కోట్లు,విజయవాడ మెట్రోకు 5900 కోట్లు రుణం సమీకరించాలని నిర్ణయించారు.ఈ మేరకు మెట్రో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీకి లోన్ ఇచ్చే బ్యాంకులతో మెట్రో కార్పొరేషన్ ఎండీ సంప్రదింపులు జరుపుతున్నారు.త్వరలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో విదేశీ బ్యాంకుల ప్రతినిధులు చర్చలు జరపనున్నారు. రెండు నగరాల్లో మెట్రో ప్రాజెక్ట్ ఏర్పాటుకు వేగంగా ముందుకు వెళ్తున్న ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్.. ఈ మేరకు రుణసేకరణ ప్రక్రియను ముమ్మరం చేస్తోంది. దీనిపై క్లారిటీ వస్తే ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించి వేగంగా పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

## మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సుప్రీంలో ఊరట



న్యూఢిల్లీ, **మే 14:** ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది. మొయినాబాద్ వద్ద ప్రైవేటు భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారన్న కేసులో జీవన్ రెడ్డికి సుప్రీం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. మొయినాబాద్ భూ వ్యవహారంలో జీవన్ రెడ్డి పిటిషన్ కొట్టేసి, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. తెలంగాణ హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టులో జీవన్ రెడ్డి సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు (బుధవారం) సుప్రీంలో విచారణ జరిగింది.ఈ వ్యవహారంలో తన కుటుంబ సభ్యులకు బెయిల్ మంజూరు చేశారని కోర్టుకు జీవన్ రెడ్డి న్యాయవాది చెప్పారు. దర్యాప్తుకు పూర్తిగా సహకరించాల్సిందే అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ పార్థివాలా ధర్మాసనం తుది ఉత్తర్వులు ఇచ్చింది. ఒకవేళ దర్యాప్తునకు సహరించకపోతే విచారణాధికారులు తగిన చర్యలు తీసుకునే వెసులుబాటును సుప్రీం కోర్టు కల్పించింది.

కాగా.. మెకిలాలో 114 ఎకరాల భూమి కబ్జా చేశారంటూ ఆయనపై ఆ భూ యజమాని సామ దామోదర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జీవన్ రెడ్డిపై మోకిలాతో పాటు చేవెళ్ల పోలీస్ స్టేషన్లలో పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. జీవన్ రెడ్డి భార్య, తల్లిపై కూడా చేవెళ్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయిన విషయం తెలిసిందే.

## శ్రవణ్ రావును విచారిస్తున్న సీసీఎస్ పోలీసులు



**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు శ్రవణ్ రావు విచారిస్తున్న సీసీఎస్ పోలీసుల విచారణ కొనసాగుతోంది. అఖండ ఇండియా టెక్ ప్రయివేటు లిమిటెడ్‌ను మోసం చేసిన కేసు శ్రవణ్ రావును అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఏ4గా శ్రవణ్ రావు భార్య స్వాతి రావును చేర్చారు. స్వాతిరావును కూడా సీసీఎస్ పోలీసులు విచారణ చేయనున్నారు. ఇన్ రథమ్ ఎనర్జీ ప్రయివేటు లిమిట్ డైరెక్టర్ అని చెప్పి శ్రవణ్ రావు మోసం చేశారు. ముడి ఇనుము సరఫరా చేసేందుకు అఖండ ఇండియా టెక్ ప్రయివేటు లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. టన్నుకు రూ. 300 లాభం వస్తుందని చెప్పి రూ. 6.5 కోట్లు వసూలు చేసి.. మోసం చేసినట్లు సీసీఎస్ పోలీసులు గుర్తించారు. ఈ కేసులో భర్త శ్రవణ్ రావుతో కలిసి భార్య స్వాతి రావు మోసం చేసినట్లు నిర్ధారించారు.కాగా బెంగళూరులోని తన కంపెనీ నుంచి ఇనుప ఖనిజం కొనుగోలు చేస్తే అధిక లాభాలు ఇస్తానని నమ్మించిన శ్రవణ్‌రావు.. హైదరాబాద్‌లోని అఖండ ఇన్‌ఫ్రాటెక్ కంపెనీకి రూ.6.5 కోట్లు టోపీ పెట్టాడు. ఈ కేసులో మంగళవారం శ్రవణ్‌రావును విచారించిన సీసీఎస్ పోలీసులు, ఆయనను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీసీఎస్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్‌లోని మిథిలా నగర్‌లో ఉన్న అఖండ ఇన్‌ఫ్రాటెక్ సంస్థ ప్రధాన కార్యాలయానికి ఇన్‌రిథ్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టర్‌గా ఉన్న శ్రవణ్ రావు 2022 జూన్‌లో వెళ్లారు. అక్కడ అఖండ డైరెక్టర్ ఆకర్ష్ కృష్ణను కలిశారు. బెంగళూరులోని సండూరులో ఉన్న ఎకోర్ ఇండస్ట్రీస్ తన ఆధీనంలోనే ఉందని, దానికి ప్రతినిధిగా వ్యవహరిస్తున్నట్లు బురిడీ కొట్టించారు. ఎకోర్ ఇండస్ట్రీస్ నుంచి ఇనుప ఖనిజం (ముడి ఇనుము) కొనుగోలు చేస్తే టన్నుకు రూ.300 లాభం ఉంటుందని నమ్మబలికారు. శ్రవణ్ మాటలు నమ్మిన అఖండ సంస్థ.. విడతల వారీగా రూ. కోట్ల విలువైన ఖనిజాన్ని కొనుగోలు చేసింది. తన అకౌంటెంట్ ద్వారా మెయిల్ చేయించి అఖండ నుంచి రూ. 6.5 కోట్ల పై చిలుకు డబ్బును తన ఖాతాలకు మళ్లించుకున్నారు. ఆ తర్వాత సరుకు సరఫరా చేయలేదు. దీనిపై 2024 జూలైలో అఖండ సంస్థ ప్రతినిధులు ఆరా తీయగా.. శ్రవణ్‌రావుతో పాటు ఎకోర్ ఇండస్ట్రీస్ డైరెక్టర్‌గా కొనసాగుతున్న ఉమా మహేశ్వర్‌రెడ్డి, శ్రవణ్‌రావు అనుచరుడు వేదమూర్తితో కలిసి అఖండ సంస్థకు రూ. 6.5 కోట్లకు పైగా టోపీ పెట్టినట్లు గుర్తించారు.

# గ్రామదేవతల ఉత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో నిర్వహిం చిన శ్రీ మారెమ్మ తల్లి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం, శ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీ కోటమైసమ్మ, శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నూతన షాప్ ప్రారంభోత్సవం



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రం లో నీల ఐలయ్య నూతనంగా ఏర్పాటు చేసిన రైతన్న ట్రేడర్స్ షాపును నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మూడు నెలలు గడిచినా ముందుకు సాగని పనులు




**హైదరాబాద్:** జలమండలి, జిహెచ్ఎంసి సమన్వ య లోపంతో మూడు నెలలు గడిచిన ముందుకు సాగని రోడ్డు పనులు. హైదరాబాదు అంబర్పేట నియోజకవర్గం కాచిగూడ లింగంపల్లి ప్రధాన దారిలో ఈ సంవత్సరం ఫిబ్రవరి నెల 15వ తారీఖున రోడ్డు పనుల శంకుస్థాపన జరిగింది. నేటికీ మూడు నెలలు గడిచింది. రోడ్డు పనులకు తవ్వకాలు జరిపి రోడ్డు వేయకపోవడంతో అటుగా రాకపోకలు సాగించే వారికి ఇబ్బందిగా మారింది. స్థానికంగా ఉండే వ్యాపారస్తులకు బోనీ లేదంటున్నారు కొందరు వ్యాపారులు. ఆ వీధిలో శివ పార్వతి గణపతి, రాఘవేంద్ర స్వామి, వెంకటేశ్వర ఆలయాలు ఉన్నవి. ఆలయానికి వచ్చే భక్తులు సైతం ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సరిత గతిన పనులను ప్రారంభించి పూర్తి చేయాలని స్థానికుల సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బిజెపి మండల అధ్యక్షునిగా బండ మధుకర్ రెడ్డి



**రామన్నపేట:** యాదాద్రి భువన గిరి జిల్లా, రామన్నపేట మండలంలోని మండల బీజేపీ పార్టీ నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీకి నూతన ఉత్తేజం తీసుకు వస్తామని అలాగే మునుముందు జరగబోయే స్థానిక ఎలక్షన్లలో ప్రతీ గ్రామంలో గెలుపే లక్ష్యంగా పోరాడుతామని తెలియజేయడం జరిగింది. నూతన మండల కమిటీ సభ్యులు వరుసగా అధ్యక్షుడుగా బండ మధుకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా నలుగురు కంభంపాటి శివరంజన్, వనం సద్గుణ, బట్టె రమేష్, గజ్జెల రాము, ప్రధాన కార్యదర్శులుగా ఇద్దరు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివ కుమార్, కార్యదర్శులుగా నలుగురు గన్నెబోయిన మధు, బందెల సంజీవ, బాతుక నరేష్, రేపాక లింగస్వామి, కోశాధికారిగా గురుకు జ్యోతి & 27 మంది సభ్యులుగా నూతన కమిటీని ప్రకటించడం జరిగింది.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**హైదరాబాద్:** అంబర్పేట నియోజకవర్గం కాచిగూడ డివిజన్లో రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్పొరేటర్ కనే ఉమా రమేష్ యాదవ్. అనంతరం స్థానిక ప్రజల సమస్యలను అధికారులతో కలిసి పాదయాత్ర ద్వారా వీధి వీధి తిరిగి సమస్యలను నేరుగా అధికారులతో చర్చించి తక్షణమే మరమ్మత్తులు చేయాలని ఆదేశాలు సైతం జారీ చేశారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# కొహెడ గ్రామంలోని రాజాజీ నగర పేరిట వేసిన లే ఔట్ పరిశీలన

**గాయపడిన వారికి పరామర్శ, బాధితులకు భరోసా**
**ఆక్రమణలకు పాల్పడిన, దాడి చేసిన వాళ్ళపై క్రిమినల్ చర్యలు : హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**

**రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం కొహెడ గ్రామంలోని రాజాజీ నగర పేరిట వేసిన లే ఔట్ ను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దాదాపు 17 ఎకరాల విస్తీర్ణంలో 190 వరకు ప్లాట్లతో ఉన్న లేఅవుట్ లోని పార్కులు, రహదారులు కలిపేసి సమ్మిరెడ్డిబాల్ రెడ్డి తప్పుడు ధ్రువపత్రాలతో తమ ప్లాట్లను కబ్జా చేశారంటూ అక్కడి ప్లాట్ యజమానులు గతంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. ఆక్రమణలను, రహదారులకు అడ్డంగా నిర్మించిన కట్టడాలను హైడ్రా తొలగించింది. ప్లాట్ యజమానులు ఊపిరి పీల్చుకున్నా రు. మళ్ళీ అక్కడ సమ్మిరెడ్డి బాల రెడ్డి నిర్మాణాలు చేపట్టగా ప్లాట్ యజమానులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో సమ్మిరెడ్డి వాళ్ళ మీద దాడి చేసి తరిమేశాడు అని ప్లాట్ యజమానులు ఫిర్యాదు చేయడంతో కమిషనర్ క్షేత్ర స్థాయి పర్యటన చేసి అక్కడ పరిస్థితిని తెలుసుకున్నారు. రాజాజీ నగర లేఔట్ ప్రకారం రహదారులు, పార్కులను కబ్జాల చేరా నుంచి విడిపిస్తామని. ఆక్రమణలకు పాల్పడిన వాళ్ళపై లోతుగా పరిశీలించి వాళ్ళ మీద క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు మాట ఇవ్వడంతో మాటివ్వడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం కొహె డ విలేజ్ లోని కొత్త చెరువును కమిషనర్ సందర్శించారు. చెరువులో తమ స్థలాలు మునిగిపోయాయి అనే పిర్యాదుల



విషయమై క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సమ్మిరెడ్డి బాల్ రెడ్డి తనపై దాడి చేయగా నెత్తిమీద గాయం అయ్యిందని.. 12 కుట్లు పడ్డాయని కమిషనర్ కు బాధితుడు మొరపెట్టుకున్నాడు. కబ్జాలు తొలగించి రహదారులు, పార్కులు రక్షిస్తామని.. ఆక్రమణలకు పాల్పడిన సమ్మిరెడ్డి బాలరెడ్డి పై కేసులు పెడతామని బాధితులకు భరోసా ఇచ్చిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ .

# కల్లుగీత కార్మికులకి కాటమయ్య రక్షణ కవచం

**మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై కళ్ళుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్ళు గీత కార్మికులకు ఇచ్చిన హామీల ప్రకారంగా తాటి చెట్టు ఎక్కే ప్రతి వ్యక్తికి కిట్ ఇస్తాం అని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారంగా గీత కార్మికులకు రక్షణ కవచం ఇస్తున్నామని ఇట్టి సదా అవకాశాన్ని ప్రతి కళ్ళుగీత కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలి , ఎమ్మెల్యే డా మురళీ నాయక్ అన్నారు .ఇంకా ఎంతోమంది గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కి దురదృష్టవశాత్తు కింద పడి మరణించిన సందర్భాలు అనేకం ఉన్నాయని, వికలాంగులైన వారు కొంతమంది అయితే శాశ్వతంగా మంచాలకే పరిమితమై కొట్టుమిట్టాడుతూ ప్రాణాలు వెళ్లదీస్తున్న గీత కార్మికులు మరికొందరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గీత కార్మికుల రక్షణగా కాటమయ్య రక్షక కవచం తయారు చేయబడిందని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ గుర్తు చేశారు .అంతేకాకుండా ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరి క్షేమం గురించి ఆలోచిస్తుంది అని కల్లుగీత కార్మికుల భద్రత, ఆరోగ్యం, క్షేమం అన్నింటిని పరిగణలోకి తీసుకొని కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నామన్నారు. గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. చెట్లపై పనిచేస్తున్న కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షక కవచం కిట్లు అందించడం జరుగుతోందని చెప్పారు. ఈ కిట్ కార్మికులకు ప్రాథమిక రక్షణను అందిస్తూ, ప్రమాదాల కారణంగా గాయపడకుండా ఉండేందుకు దోహదం చేస్తుందని



తెలిపారు. గౌడ కులస్తులకు ప్రభుత్వ పక్షాన పెన్షన్లు, ప్రమాదాల సమయంలో పరిహారం అందించడానికి చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. గీత కార్మికులు వృత్తిలో ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ భవిష్యత్తులో పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు జిల్లా ఎక్సైజ్ సూపరెంటెండెంట్ అధికారి కిరణ్, మహబూబాద్ ఎక్సైజ్ సీఐ చిరంజీవి , మరియు ఇంకా కొంతమంది ఎక్సైజ్ శాఖ అధికారులు , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు,పట్టణ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .

# మంచినీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు



**మెట్ పల్లి:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం ఆత్మకూరు గ్రామం(పాటిమీద తాండ) ప్రజల త్రాగునీటి అభ్యర్థన మేరకు సురభి ఫౌండేషన్ ఆధ్వర్యంలోసుమారు రెండు లక్షల 80 వేల విలువగల ఫిల్టర్ వాటర్ ప్లాంట్ సురభి నవీన్ కుమార్ , సొంత నిధులతో సురభి ఫౌండేషన్ ద్వారా ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను , నెలకొల్పి ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ , చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు పాటి మీది తండా ప్రజలు సురభి నవీన్ కుమార్ ను శాలువాలతో సన్మానించి సత్కరించారు ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా సురభి ఫౌండేషన్ ద్వారా నెరవేరుస్తానని అన్నారు వారితో పాటు మేట్ పల్లి మండలం బీజేపీ అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి, ఎంపిటిసి బోగ గంగాధర్,మాజీ సర్పంచ్ ఇల్లెందుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ మారంపల్లి శ్రీనివాస్,ఉప సర్పంచ్ మంక్తు నాయక్, VDC చైర్మన్ బానవత్ దర్శి నాయక్, VDC వైస్ చైర్మన్ గణేష్ నాయక్, బూత్ అధ్యక్షులు హ్యాపావత్ రాజు,బానవత్ దేశాయి,రవి, సురేష్ రెడ్డి,మహేష్, ప్రకాష్, లక్ష్మణ్, రవి లాల్, సాయి రెడ్డి,ప్రజలు,బీజేపీ,BJYMf పదాదికారులు,సీనియర్ నాయకులు,వివిధ మోర్చాల పదాధికారులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## జిల్లా టెక్స్ట్ బుక్స్ గోదాంను సందర్శించిన ఆర్‌జేడి



**కేసముద్రం :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం విలేజ్ లోని టెక్స్ట్ బుక్ గోదాంను ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా మేనేజర్‌కు పలు అంశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. డీఈవో డాక్టర్ ఏ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మే 20 నుంచి మహబూబాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు జిల్లా పాయింట్ నుంచి టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. మహబూబాద్ జిల్లా టెక్స్ట్ బుక్స్ మేనేజర్ చీకటి వెంకట్రాం నరసయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు మన జిల్లాకు రావలసిన 319660 పుస్తకాలలో 221880 లు వచ్చాయి ఇంకా 97780 పుస్తకాలు రావాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా టెక్స్ట్ బుక్స్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ స్టాఫ్ పాల్గొన్నారు.

## జవాన్ కుటుంబానికి మూడు లక్షల అందుచేత



**ఘట్కేసర్ :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో గత ఐదు రోజుల క్రితం ఘట్కేసర్ లో నివాసముంటున్న వీర జవాన్ ములుగు నక్సలైట్లు పెట్టిన మందు పాత్ర పేలి మరణించిన తిక్క సందీప్ కుటుంబాన్ని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పరామర్శించి, ఆ కుటుంబానికి మూడు లక్షల రూపాయలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జవాన్ మరణం చాలా బాధాకరమని, జవాన్ కుటుంబానికి ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని,వారికి ఏఆపద వచ్చినా సహాయం చేయడానికి ముందు ఉంటానన్నారు. ఎమ్మెల్యే వెంట ఘట్కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు స్తంభంతో పొంచివున్న ప్రమాదం



**ఘట్కేసర్ :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ నుంచి ఘనపూర్ కు వెళ్లే రహదారిలో వాహనదారులకు ఈ కరెంటు స్తంభం ఇబ్బందికరంగా మారింది నిర్లక్ష్యంగా వాహనదారులు స్తంభానికి ఢీ కొట్టిన ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని వాహనదారులు స్థానిక ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి కరెంటు స్తంభాన్ని పక్కకు జరపాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## సేవాలాల్ సేన మానుకోట మండలాధ్యక్షుడిగా డాక్టర్ బోడ రమేష్ నాయక్ నియామకం



**మానుకోట :** నేడు మానుకోట సేవా లాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్. ఈ సందర్భంగా నందులాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని సేవాలాల్ సేన నూతన మండల కమిటీ నియామకం చేశామని అంతే కాకుండా బోడ రమేశ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. ఇందులో భాగంగా మానుకోట మండల అధ్యక్షులు గా ఎన్నికైన బోడ రమేష్ వేమునూరు గ్రామ శివారు పెద్ద లింగయ్య తండావాసి. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి నాకు అప్పగించిన బాధ్యతను తూచ తప్పక నెరవేరు స్తానని, ఎప్పటికీ ప్రజలలో ఉండి ప్రజా సమస్యల కోసం పోరాడుతానని నా ఎన్నికకు కరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు ఐడీ కార్డ్స్, ఇన్సూరెన్స్ పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే



**హనుమకొండ :** హన్మ కొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జి నేహాల్ వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పుట్ట తిరుపతి ల ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని మండలాల కోఆర్డినేటర్లకు ఐడి కార్డ్, ప్రమాదభీమా 3 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పత్రాన్నీ అందజేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.

## ఆలయ అభివృద్ధికి సోయం వీరభద్రం విరాళం



**అశ్వరావుపేట :** అశ్వరావు పేట నియోజకవర్గం ములకలపల్లి మండలం పాత జిన్నెల గూడెం గ్రామంలో బుధవారం గ్రామంలో శ్రీనాభి శీల (బోడ్రాయి) గ్రామదేవత ముత్యాలమ్మ పోతురాజు, శ్రీ అభయాంజనేయస్వామి వారి ధ్వజ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరు అయ్యిన అశ్వరావు పేట నియోజకవర్గ BRS పార్టీ నాయకులు సోయం వీరభద్రం వారికి ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు సోయం వీరభద్రం గారికి ఘనా స్వాగతం పలికి ఆహ్వానించారు. తరువాత గ్రామస్థులుతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గోని ఆలయ అభివృద్ధికి తన వంతు 10,116/-, రూ. ఆలయ కమిటీ సభ్యులకు అందిం చారు. ఈ కార్యక్రమంలో మిడియం ఎల్లయ్య, సోయం నరసింహారావు, కీసరి బాబూరావు, మిడియం గోపాల్‌రావు,పోడియం రాజు,మిడియం బాలకృష్ణ,సోయం సురేష్,సోయం రాము, మిడియం బాబూరావు మిడియం రాము, ఎలికే శ్రీను, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మందు బాబులకు రూ.10వేల జరిమానా

**సిద్దిపేట :** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ సూచించారు. జిల్లా కేంద్రంలోని నర్సాపూర్, ఎంపీడీవో చౌరస్తాలతో పాటు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా 6మంది మద్యం తాగి పట్టుబడినట్టు చెప్పారు. వారిని స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు ఎదుట హాజరుపరచగా బుధవారం రూ.10 వేల జరిమానా విధించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపొద్దన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతీరోజు డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నామని చెప్పారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

## శిక్షణ ద్వారా నైపుణ్యత అభ్యసన సామర్థ్యం పెంపందించుకోవాలి

**గుణాత్మక విద్య నైపుణ్యత శిక్షణా తరగతులు పరిశీలించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**మహబూబాబాద్ :** గుణా త్మక విద్య శిక్షణ ద్వారా విద్యార్థులకు తరగతి గదుల్లో అభ్యాసన భయం పోగొట్టి మరింత ఫలితాలు, ప్రతిభ చాటుకునేలా విద్యార్థులను తయారు చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపా రు. బుధవారం మోడల్ స్కూల్లో 274 మంది ఉపాధ్యాయులతో జరుగుతున్న ఉపాధ్యాయ నైపుణ్యత శిక్షణ తరగతులను. కలెక్టర్ పరిశీలించి, పలువురు ఉపాధ్యాయులను పాఠశాలలో జరుగుతున్న బోధన అంశాలపై సవివరంగా ప్రశ్నించారు. ఉపాధ్యాయులు ఏ విధంగా పనిచేస్తే మరింత మెరుగైన విద్య అందించవచ్చు అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులపై ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలన్నారు. కొత్తగూడ మండలంలోని ఓ పాఠశాల ఉపాధ్యాయిని విద్యార్థులు స్కూల్స్‌కు సరిగా హాజరు కాకపోవడంతో గణితం, ఆంగ్ల బాషా నైపుణ్యత సాధించలేకపోతున్నారని తెలిపారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్ల భాష, గణితం సబ్జక్ట్స్ పై విద్యార్థులకు మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలని,తరగతి గదుల్లో లెర్నింగ్ లెవెల్ పెంపొందించాలని ప్రత్యేక తరగతులు తీసుకోవాలని తెలిపారు. తెలుగు లాంటి లాంగ్వేజ్ పరీక్షల్లో విద్యార్థులు వెనుక పడకుండా చూసుకోవాలి తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ఫలితాలకు అనుసరించిన పద్ధతులు 7,8,9 తరగతుల్లో అనుసరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జేడి సత్యనారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ACG శ్రీరాములు, ప్రోగ్రాం అధికారులు చంద్రశేఖర్ ఆజాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే మిస్‌వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలి



**, హైదరాబాద్ :** మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక నిరసన కార్యక్రమం పై రాష్ట్ర ప్రభుత్వ అప్రజాస్వామిక దాడిని ఖండిస్తూ బుధవారం హైదరాబాదు బాగ్ లింగం పల్లిలో సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక నిర్వాహకులు ఐద్వా మల్లు లక్ష్మి, ఆశాలత, అరుణ, జ్యోతి, ప్రగతిశీల మహిళా సంఘం స్వరూప, చైతన్య మహిళా సంఘం జయ సావిత్రి, శ్రీదేవి, పి ఓ డబ్ల్యు సంధ్య, ఝాన్సీ మాట్లాడుతూ .. 72వ మిస్ వరల్డ్ అందాల పోటీలు ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభం అయ్యాయి. 109 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్న ఈ పోటీలను ఈ నెల 31వ తేదీ వరకు జరిపేందుకు 200 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. స్త్రీల అందాన్ని శారీరక కొలతలు, అంగాంగ ప్రదర్శనల స్థాయికి దిగజారుస్తున్న ఈ మిస్ వరల్డ్ పోటీలను రాష్ట్రవ్యాప్తంగా మహిళా,యువజన,విద్యార్థి సంఘాలంతా కలిసి తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నాం. కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ నిర్వహిస్తున్న ఈ మిస్ వరల్డ్ పోటీలు మహిళల ఆత్మగౌరవాన్ని మార్కెట్ సరుకుగా మారుస్తున్నాయి. దిగజారిన ఈ మార్కెట్ సంస్కృతి మన స్త్రీల మానమర్యాదలను ఏ మాత్రం పెంచబోవని ప్రజాసంఘాలుగా మేం భావిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాల్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు, చేనేత పరిశ్రమకు చేయూత ఇచ్చేందుకు, పర్యాటక రంగం అభివృద్ధికి ఈ మిస్ వరల్డ్ అందాల పోటీలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది.కానీ ఈ పోటీల నిర్వహణ వెనుకున్న అసలు ఉద్దేశ్యం కాస్మోటిక్ కంపెనీల వ్యాపార ప్రయోజనమే అన్నారు. ఈ వేదిక ద్వారా కొంతకాలంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఇందులో భాగంగా ఈ నెల 10వ తేదీన మిస్ వరల్డ్ అందాలు పోటీలు జరుపుతున్న గచ్చిబౌలి స్టేడియం దగ్గర ప్రజాసంఘాలు నిర్వహించిన నిరసన ప్రదర్శనపై పోలీసులు అప్రజాస్వా మికంగా దాడి చేశారు పేర్కొన్నారు. మహిళా నాయకులు,కార్యకర్తలను అభ్యంతరకరంగా లాగుతూ పోలీసు వ్యానుల్లోకి తోసివేశారు. అరెస్టు చేసిన ఉద్యమకారులను మిస్ వరల్డ్ అందాల పోటీల వేదికకు చాలా దూరంగా ఉన్న నార్సింగి, మొయినాబాద్, రాజేంద్రనగర్, గచ్చిబౌలి స్టేడియం పోలీస్ స్టేషన్‌లకు తరలించారని తెలిపారు. మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే మిస్‌వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలి! నిరసన తెలిపిన ఐక్యవేదిక నాయకులు, కార్యకర్త_ల అక్రమ అరెస్టును ఖండించారు. ఈ కార్యక్రమంలో అనసూయ హేమలత ఏఐఎంఎస్ఎస్ ఏఐడివై ఓపివైఎల్ నుండి తేజ రవి కృష్ణ గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ జానీ భాష భారతి పిఓడబ్ల్యూ రచయిత బండారువిజయ మందారపు హైమావతి తెలంగాణ ప్రజాఫ్రంట్ రాంబాబు కృష్ణ రవిపాల్గొన్నారు

## 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మద్దతు**



**హైదరాబాద్ :** కరోనా కష్టకాలంలో కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారన తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాల ను రద్దు చేయాలని అదే సందర్భంలో కార్మిక హక్కుల ను కలిగిస్తున్న చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం, వ్యవసాయ మార్కెట్ వ్యవస్థను సర్వ నాశనం చేసి ఆదాని, అంబానీల వంటి బహుళ జాతి సంస్థలకు ఊడిగం చేయడానికి పై వర్గాల హక్కులను, చట్టాలను పూర్తిగా తొలగించే చర్యలను గత అనేక సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుపుతున్న వారికి చీమకుట్టి నట్టునైనా లేదు. గనుక మరోసారి ఈ నెల 20న దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా గ్రామీణ ప్రాంతం లో రైతు,కూలీలలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తు సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పాలకొండలో పోస్టర్ను విడుదల చేశారు. కార్మికుల హక్కులను కాపాడు వరకు జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల వారు కావాలని అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు. గోడ పత్రికను విడుదల చేసిన వారిలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గురుబిల్లి అప్పలనాయుదు,కిమిడి రామ్మూర్తి నాయుడు కౌల రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు,వావిలపల్లి రమణమూర్తి జిల్లా ఉపాధ్యక్షులు,రౌతు సోంబాబు గుడివాడ నీటి సంఘం అధ్యక్షుడు, ఎద్దుబోయిన సింహాద్రి,వైకుంఠ రావు నీటి సంఘం డైరెక్టర్,ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ సత్తా చాటాలి

**ఆప్ జాతీయ నాయకులూ, మాజీ ఎమ్మెల్యే దిలీప్ పాండే ..**



**బషీర్ బాగ్:** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ సత్తా చాటాలని,ఎన్నికలు ఎప్పుడొచ్చి నా సిద్ధంగా ఉండేలా ప్రణాళికలు రూపొందిం చుకోవాలని ఆప్ జాతీయ నాయకులూ తెలంగాణ రాష్ట్ర బాద్యులు, మాజీ ఎమ్మెల్యే దిలీప్ పాండే సూచించారు. ఢిల్లీ ఆప్ కేంద్ర కార్యాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు -అనుసరించవలసిన వ్యూహాలు, పార్టీ బలోపితం పై ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, ఆప్ రాష్ట్ర నాయకులూ విజయ్ మల్లంగి,మహమ్మద్ సోహైల్ లాతో దిలీప్ పాండే చర్చించారు. ఈ తెలంగాణాలోని అన్ని జిల్లాలలో ఆప్ శాఖలు బలంగా ఉన్నాయని, ఈసారి జెడ్.పి.టి.సి స్థానాలతోపాటు ఏం.పి.టి.సి,గ్రామాల్లో సర్పంచ్,వార్డ్ మెంబెర్ పదువుల కు పోటీ చేయాలనీ దిలీప్ పాండే కోరారు. దేశానికి ప్రమాదకరంగా మరీనా బీజేపీను తెలంగాణ లో చిత్తూ చేయాలనీ అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత దేశ ప్రజలు ఇచ్చిన హామీలను ప్రచారం ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా చెప్పారు. తెలంగాణాలో ఆప్ కు కొంత పట్టు ఉన్న దానిని మరింత పటిష్టం చేసుకోవాలన్నారు. మారిన పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలకు పోటీచేస్తామన్నారు. రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రూపొందించిందని, స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ నెల మే 31 న ఆప్ యాక్టీవ్ వాలంటీర్లు రాష్ట్ర స్థాయి సమావేశం హైదరాబాద్ లో పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఆప్ శ్రేణులు హాజరు అవుతారని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెకు గిరిజన సంఘం వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్ :** కార్మిక, రైతు, సామా జిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మే 20 తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ సమ్మెకు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్, హైదరాబాద్ అధ్యక్షులు రామ్ కుమార్ నాయక్, కిషన్ నాయక్‌లు బుధవారం,హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని టీపీఎస్కే హాల్లో వాల్ పోస్టర్ ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆర్ శ్రీరాం నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి లేబర్ కోడ్ ల పేరుతో కార్మిక హక్కులను కాలరాయడమే కాకుండా దేశ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా నూతన చట్టాలను ప్రవేశ పెడుతూ అంబానీ ఆదానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూరుస్తుందని ఆరోపించారు. దేశంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాదిమంది గిరిజనులు, దళితులు, బలహీనవర్గాలు, పేదలు ఆధారపడి జీవిస్తుంటే ఆ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలనే కుట్రతో బడ్జెట్లో గతంలో ఎన్నడు లేని విధంగా కోత పెట్టిందని విమర్శించారు. తరతరాలుగా అటవీ, పోడు భూముల పై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ గిరిజనులను అడవుల నుండి బలవంతంగా గెంటి వేసే విధంగా అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 పేరుతో తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలో ఆదివాసి గిరిజనులకు ఉన్న హక్కులతో పాటు 5, 6 వ షెడ్యూల్ ప్రాంత హక్కులు, చట్టాలపై దాడిని తీవ్రతరం చేసిందని అన్నారు. శతాబ్దాలుగా ఆదివాసీ గిరిజనులు ఆచరిస్తూ వస్తున్న సంస్కృతి, ఆహార అలవాట్లు, ఆచారాలపై మూక దాడు లు చేస్తూ బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ వంటి సంస్థలు హత్యలకు పాల్పడుతున్నాయన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక,రైతు, సామాజిక, ప్రజా సంఘాలు ఐక్యంగా మే 20 వ తేదీన సార్వత్రిక సమ్మెను చేపట్టాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సమ్మెలో రాజకీయాల కు అతీతంగా ఆదివాసి గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## 28న వనపర్తిలో “జనభేరి” బహిరంగ సభ



**బషీర్ బాగ్:** వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో “జనభేరి” పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ వెల్లడించారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నామని, గత ప్రభుత్వంలో ఎన్నో అక్రమ కేసులు పెట్టినా కూడా వాటిని ధైర్యంగా ఎదుర్కొని అనేక ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు. సమగ్ర కుల గణన చేపట్టి, బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని కి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారు లు జంగిరెడ్డి జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి సలహాదారు బడేసాబ్, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి సతీష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్,వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, దేవర శివ,అంజన్న యాదవ్, ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్, రేనట్ల మల్లేష్, ముత్యాల వినోద్ సాగర్, చెలిమిల్ల రామన్ గౌడ్,నరసింహ యాదవ్, మట్టపల్లి అనిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి విద్యారణ్య పూరిలో భూ పరిశీలన

**200 కోట్లతో త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతాం**
**- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**పరిగి :** పరిగి మున్సిపాలిటీ పరిధి లోని విద్యారణ్యపురిలో బుధవారం ఎమ్మెల్యే టి, రామ్మోహన్ రెడ్డి TGWIDC MD గణపతి రెడ్డితో కలిసి 200 కోట్ల రూపాయలతో నిర్మించబోతున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కులాలు, మతాలకు సంబంధించిన విద్యార్థులు ఒకే పాఠశాలలో చదవాలని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం పూర్తి చేసి విద్యాసంవత్సరం ప్రారంభించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారని. ఇప్పటికే పలు నియోజకవర్గాలలో పనులు ప్రారంభమయ్యాయని, ముఖ్యమంత్రి పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దాలని ప్రధాన లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్లు నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పరిగి నియోజక వర్గానికి సంబంధించి తుంకలగడ్డ విద్యారణ్యపూరిగా పేరుగాంచి అన్ని రకాల పాఠశాలలు కళాశాలలు ఉన్నటువంటి ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ వన్ కాంగ్రెస్ అధ్యక్షులు పార్థసారథి, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పట్టణ అధ్యక్షులు కృష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ ప్రసాద్, ఎమ్మార్వో ఆనంద్ రావు, వైస్ చైర్మన్ అయూబ్, కాంగ్రెస్ నాయకులు అనేం ఆంజనేయులు,చిన్న నరసింహులు,ఘనముని శ్రీనివాస్,సర్వర్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద పోలీస్ స్టేషన్లో ఏసీబీ సోదాలు



**బిచ్కుంద:** బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ అధి కారులు బుధవారం సోదాలు చేపట్టారు. ఈ ఘటన అటు పోలీసుల్లో,ఇటు వ్యాపారుల్లో కలకలం రేపింది. ఉద యం స్టేషన్‌కు చేరుకున్న ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టా రు. ఇటీవల అక్రమంగా ఇసుక తరలిస్తున్న పది ఇసుక ట్రాక్టర్లను పోలీసులుపట్టుకోగా,వాటిని వది లేందు కు డబ్బులు డిమాండ్ చేశారనే ఆరోపణతో ఏసీబీ అధికా రులు విచారణ చేపడుతున్నారు. పక్కనే ఉన్న సర్కిల్ కార్యాలయంలో డీఎస్పీ విఠల్ రెడ్డి,సీఐ జగడం నరేశ్ ఉండగా,పీఎస్‌లో ఎస్సై ఉన్నారు. సోదాలు కొనసాగుతున్నాయి. కామా రెడ్డి జిల్లాలో ఏసీబీ సోదాలు సంచలనం, ఇక్కడ పోలీసు అధికారులపై గతంలో కూడా అవినీతి ఆరోపణలు చాలా ఎదుర్కొంటున్నారని ప్రజలు అనుకుంటున్నారు. ముఖ్యంగా ఇక్కడి అధికారులు అక్కడినుం డి ఉన్నతాధికారులు అవినీతి ఆరోపణలు రావడంతో వారిని వేరే జిల్లాకు బదిలీచేస్తే మళ్లీ అక్కడే పోస్టింగ్ తీసుకొని రాజకీయ పలుకుబడితో పోస్టింగ్ నిర్వహి స్తున్నట్లు మండల ప్రజలు పోలీసు లపై తీవ్ర వ్యతిరేకత మొదలైంది అక్కడ ఓఅధికారి నాలుగు సార్లు విధుల నుండి అప్పటి అధికా రులు వేరే చోటకి బదిలీ చేస్తే రాజకీయ పలుకుబడితో మళ్లీ అక్కడికే పోస్టింగ్ తెచ్చుకోవ డం జిల్లాలో చర్చనీయంసగా మారింది. సర్కిల్ పరిధిలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి .సామాన్యులను ముక్కు పిండి వసూల్ చేస్తున్న చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇసుక అక్రమ రవాణా విషయంలో ఎప్పుడూ బిచ్కుంద పీఎస్ మరో సారి వార్తల్లోకి ఎక్కింది. ఇసుక అక్రమర వాణా చేస్తున్న వారి నుంచి ముడుపులు తీసుకుంటన్నారని మూడేళ్ల క్రితం ఇదే పీఎస్ లో పని చేస్తున్నముగ్గురు కానిస్టేబుళ్లను అప్పటి ఎస్పీశ్వేతారెడ్డి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.



# టెస్టు ర్యాంకింగ్స్‌లో టాప్ పొజిషన్?..

## • చరిత్ర సృష్టించిన జడేజా

టీమ్ఇండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా నయా చరిత్ర సృష్టించాడు. వరల్డ్ క్రికెట్‌లో ఇప్పటివరకు ఎవరికీ సాధ్యం కాని రికార్డు తన పేరిట లిఖించుకున్నాడు. బుధవారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్?లో టాప్ పొజిషన్? పదిలం చేసుకున్నాడు. ప్రస్తుతం జడ్డూ 400 రేటింగ్స్?తో అగ్రస్థానంలో కొనసాగుతు న్నాడు. ఈ క్రమంలోనే జడేజా టెస్టు చరిత్రలోనే అరుదైన రికార్డ్ సాధించాడు. టెస్టు ర్యాంకింగ్స్?లో? ఆల్?రౌండర్ విభాగంలో అత్యధిక రోజులు టాప్ ప్లేస్?లో ఉన్న ప్లేయర్?గా ఘనత సాధించాడు. గత 1151 రోజుల నుంచి జడేజానే టెస్టు ఆల్?రౌండర్ల విభాగంలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టెస్టు చరిత్రలో టాప్? ప్లేస్?లో కొనసాగడం ఇదే అత్యధికం. కాగా, 2022లో రవీంద్ర జడేజా టెస్టు ఆల్?రౌండర్ల లిస్ట్?లో అగ్ర స్థానంలోకి దూసుకొచ్చాడు. అప్పుడు వెస్టిండీస్ మాజీ కెప్టెన్ జేసన్ హోల్డర్?ను వెనక్కినెట్టి జడ్డూ టాప్?లో స్థిరపడ్డాడు. అప్పట్నుంచి మూడేళ్లకుపైగా ఆ స్థానాన్ని పదిలం చేసుకుంటూ వస్తున్నాడు. గతేడాది అద్భుతమైన గణాంకాలతో జడ్డూ ఆకట్టుకున్నాడు. 2024లో 29.27 యావరేజ్?తో 527 పరుగులు బాదాడు. అలాగే బౌలింగ్?లోనూ రాణించిన జడేజా 24.29 సగటుతో 48 వికెట్లు నేలకూల్చాడు. 2024 ఐసీసీ టెస్టు టీమ్ ఆఫ్ ది ఇయర్?లో చోటు దక్కించుకున్నాడు. ఈ జట్టులో భారత్ నుంచి యశస్వీ జైస్వాల్, జడేజా, జస్ప్రీత్ బుమ్రా ముగ్గురికే చోటు దక్కింది. 2012లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన జడేజా టీమ్ఇండియాకు ఇప్పటిదాకా 80 మ్యాచ్?ల్లో ప్రాతినిధ్యం వహించాడు. ముఖ్యంగా భారత్ పిచ్?లపై బంతిని గింగిరాలు తిప్పుతూ ప్రత్యర్థుల వికెట్లు నేలకూల్చుతాడు. ఇప్పటివరకు జడ్డూ 3370 పరుగులు బాదాడు. ఇందులో 4 సెంచరీలు, 22 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అటు బంతితోనూ అదరగొట్టి 323 వికెట్లు నేలకూల్చాడు. ఇందులో మూడుసార్లు 10 వికెట్లు, 15సార్లు 5 వికెట్లు ప్రదర్శనలు ఉన్నాయి.

# రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల జీతాల్లో కోత పెడుతుందా?



భారత క్రికెట్ జట్టులోని ఇద్దరు దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇటీవల టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. టీమిండియా కెప్టెన్లుగా సేవలు అందించిన ఈ స్టార్ బ్యాట్స్‌మెన్ గత ఏడాది టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తరువాత టీ20 ఇంటర్నేషనల్ నుంచి తప్పుకున్నారు. అంటే వారు టీ20, టెస్టుల్లో భారత్‌కు ప్రాతినిథ్యం వహించరు. కేవలం వన్డేల్లో మాత్రమే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడతారు. దాంతో వారిద్దరికి బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కేటగిరీ మారుతుందా? అనే చర్చ జరుగుతోంది. ఇటీవల బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను విడుదల చేసింది. అందులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మను %ూ%ం కేటగిరీలో ఉన్నారు. ఇప్పుడు వారు టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. కేవలం వన్డేల్లో మాత్రమే అడతారు. అలాంటప్పుడు బీసీసీఐ వారిద్దరి జీతాలను తగ్గిస్తుందా లేదా అని వారి అభిమానులు ఆలోచిస్తున్నారు. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా విరాట్ కోహ్లీ, రోహిత్ సెంట్రల్ కాంట్రాక్ట్ కేటగిరీపై పెద్ద అప్‌డేట్ ఇచ్చారు. బీసీసీఐ కార్యదర్శి మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లోని %ూ%ం కేటగిరీలోనే ఉంటారని చెప్పారు. ఇప్పుడు వారి జీతాలలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టమవుతోంది. వారిద్దరికీ బీసీసీఐ ఏడాదికి ఏడు కోట్ల రూపాయలు ఇస్తుంది. తరువాత కాంట్రాక్ట్ ఇచ్చే సమయంలో వారి కాంట్రాక్ట్ మారే అవకాశం ఉంది. కనీసం 3 టెస్ట్‌లు, 8 వన్డేలు లేదా 10 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఒక సంవత్సరంలో ఆడిన ఆటగాళ్లను బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలో చేర్చుతుంది. ఒక ఆటగాడు టెస్ట్ ఆడకపోయినా, వన్డే, టీ20 ఆడితే, అతన్ని సెంట్రల్ కాంట్రాక్ట్‌లో చేర్చుతారు.

# బుమ్రాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశం?



రోహిత్ శర్మ భారతీయ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. దీని తర్వాత విరాట్ కోహ్లీ కూడా అదే బాటలో పయనించి టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. భారతీయ క్రికెట్ జట్టులోని ఈ ఇద్దరు గొప్ప ఆటగాళ్ళు టెస్ట్ మ్యాచ్‌ల నుంచి రిటైర్ అవ్వడంతో భారతీయ క్రికెట్ బోర్డుకు అతి పెద్ద సవాల్‌గా మారింది. వారి తర్వాత ఆటగాళ్లను భర్తీ చేసుకోవడంతోపాటు కెప్టెన్‌ను నియమించడం కూడా టఫ్ టాస్క్ అని చెప్పాలి. ఇప్పుడు జట్టు నాయకత్వాన్ని ఎవరికి అప్పగించాలి అనే చర్చ అటు బోర్డులో ఇటు సోషల్ మీడియా, మిగతా ప్లాట్‌ఫామ్స్‌లో నడుస్తోంది. అలాంటి సమయంలో భారతీయ క్రికెట్ జట్టు ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా పేరు ఎక్కువగా వినిపిస్తోంది. జస్ప్రీత్ బుమ్రా ప్రమాదకర బౌలింగ్ ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లలో భయాన్ని రేపుతుంది. బుమ్రా భారతదేశంలో మాత్రమే కాదు, విదేశీ గ్రౌండ్‌పై కూడా అద్భుతమైన బౌలింగ్ చేస్తాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ నుంచి దక్షిణాఫ్రికా వరకు బుమ్రా తన బౌలింగ్‌తో తన సత్తా చాటుకున్నాడు. బుమ్రా వికెట్లు తీయడంతోపాటు రన్స్ ఇవ్వకుండా చాలా పొదుపుగా బౌలింగ్ చేసే జాగ్రత్తలు తీసుకుంటాడు. ప్రత్యర్థి జట్టుకు అతని బంతులను ఆడటం సులభం కాదు. బుమ్రా భారతదేశం మాత్రమే కాదు, ప్రపంచంలోని ఉత్తమ బౌలర్లలో ఒకడు. జస్ప్రీత్ బుమ్రాను భారతీయ టెస్ట్ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా చేయడానికి అతని మానసిక స్థితి ఒక పెద్ద కారణం. బుమ్రా కెప్టెన్‌గా ఉంటూ జట్టును చక్కగా నిర్వహిస్తాడు. బుమ్రా 2024 బార్డర్-గావస్కర్ ట్రోఫీ మొదటి మ్యాచ్‌లో భారత జట్టుకు కెప్టెన్సీ చేశాడు. ఆస్ట్రేలియాలోని పెర్త్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారతదేశం 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో బుమ్రా కెప్టెన్‌గా 8 వికెట్లు తీశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసుకుని ఆస్ట్రేలియాలో తన ముద్ర వేశాడు. జస్ప్రీత్ బుమ్రా చాలావరకు చాలా కూల్‌గా ఉన్నట్టు కనిపిస్తాడు, కానీ ప్రత్యర్థి జట్టుతో సమానంగా పోటీ పడే మ్యాచ్‌లలో బుమ్రా అగ్రెసివ్‌నెస్ కూడా కనిపిస్తుంది. విరాట్, రోహిత్ కెప్టెన్సీలో కనిపించే వాడివేడీ బుమ్రా కెప్టెన్సీలో కూడా కనిపించవచ్చు. కానీ ఇంకా బుమ్రా కెప్టెన్ అవ్వడం గురించి బీసీసీఐ నుంచి ఎలాంటి సమాచారం రాలేదు. టెస్ట్ జట్టు కెప్టెన్ పోటీలో శుభ్‌మన్ గిల్ పేరు కూడా ఉంది. బుమ్రాకు తరచూ ఫిట్‌నెస్ ఇష్యూలు ఇబ్బంది పెడుతుంటాయి. ఇది మైనస్ అయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు. సిరీస్ అంతటా నిలకడగా ఆడగల వ్యక్తిని సెలెక్టర్లు నియమించే అవకాశం ఉంది. అందుకే శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. సెలెక్టర్లు త్వరలోనే నిర్ణయాన్ని ఖరారు చేస్తారని భావిస్తున్నారు,



# మహారాష్ట్ర సీఎంతో రోహిత్ భేటీ

## - రాజకీయాల్లోకి వచ్చే అవకాశం!

టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ మహారాష్ట్ర ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో మర్యాదపూర్వకంగా కలిశాడు. మంగళవారం ముఖ్యమంత్రి అధికారిక నివాసం 'వర్ష'లో? సీఎంతో రోహిత్? ముచ్చటించాడు. అయితే రోహిత్ టెస్టు క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించిన వారంలోనే ముఖ్యమంత్రిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సీఎం ఫడణవీస్ క్రికెటర్ హిట్?మ్యాన్?కు బొకే ఇచ్చి స్వాగతం పలికారు. రోహిత్?ను ఆయన శాలువాతో సత్కరించారు. తర్వాత కాసేపు ఇద్దరు సరదాగా మాట్లాడుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను సీఎం ఫడణవీస్ తన అఫీషియల్ ఎక్స్ అకౌంట్?లో పోస్ట్ చేశారు. 'భారత క్రికెటర్ రోహిత్ శర్మను నా అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశాను. టెస్టు క్రికెట్?కు రిటైర్మెంట్? ఇచ్చిన సందర్భంగా అతడికి నా అభినందనలు. అలాగే ఫ్యూచర్ కెరీర్?కు ఆల్? ది బెస్ట్' అని ఫడణవీస్ రాసుకొచ్చారు. సీఎంతో రోహిత్ భేటీ అయిన ఫొటోలు సోషల్ మీడియాలో ఫుల్? వైరల్ అయ్యాయి. టెస్టుల్లోంచి రిటైర్ అయ్యాక వారంలోనే ముఖ్యమంత్రిని కలువడం వల్ల రోహిత్ రాజకీయంలోకి చేరబోతున్నాడా? అంటూ నెటిజన్లు చర్చించుకుంటున్నారు. అయితే అలాంటిది ఏమీ లేదని తెలుస్తోంది.

# చాలా అద్భుతం మహారాజా..

- మీ ఉద్యోగం రోజులను లెక్కించుకోండి
- రిటైర్మెంట్‌కు ఇంకా ఎంత సమయం ఉంది
- ఆ తర్వాత మా గురించి ఆలోచించండి
- మీలాంటి వారు నా కెరీర్ నాశనం చేశారు
- కొంచెం మంచి విషయాలు ప్రజలకు చెప్పండి
- రిటైర్మెంట్ కథనాలపై మహ్మద్ షమీ ఆగ్రహం



భారత క్రికెట్ జట్టు త్వరలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. కానీ ఐపీఎల్ 2025 కొనసాగుతుండగానే స్టార్ట్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలికారు. వారం రోజుల వ్యవధిలో దశాబ్దానికి పైగా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఇద్దరు క్రికెటర్లు టెస్టు ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. జూన్ 20న 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. కీలకమైన ఇంగ్లాంట్ టూర్‌కు ముందు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించగా.. తాజాగా మరో స్టార్ క్రికెటర్ సైతం రిటైర్మెంట్ ప్రకటించారని ప్రచారం జరిగింది. స్టార్ పేసర్ మహ్మద్ షమీ సైతం టెస్టులకు వీడ్కోలు పలికేందుకు సిద్ధంగా ఉన్నారని, అందుకే రిటైర్మెంట్ ప్రకటించనున్నాడని సోషల్ మీడియాలో పోస్టులు కనిపించాయి. ఇది నిజమని కొన్ని మీడియాలు సైతం పేసర్ షమీ రిటైర్మెంట్ కు సిద్ధమని, ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నాడని వచ్చిన కథనాలపై భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ కోపంగా ఉన్నాడు. తన కెరీర్ నాశనం చేసేందుకు కొందరు ఇలాంటి పనులు చేస్తున్నారని ఆరోపించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తర్వాత ఇప్పుడు మహ్మద్ షమీ కూడా టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్మెంట్ తీసుకోబోతున్నాడని ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ గురించి ఒక వెబ్‌సైట్ కథనం రాసింది. సోషల్ మీడియాలోనూ షమీ రిటైర్మెంట్ అంశం తెరమీదకు వచ్చింది. ఆ విషయంపై షమీ స్పందించాడు. అవన్నీ కట్టుకథలేనని, తాను రిటైర్మెంట్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. రిటైర్మెంట్ గురించి కనీసం ఆలోచించలేదని.. సోషల్ మీడియాలో తన కోపాన్ని వెళ్లగక్కాడు. తప్పుడు రాతలు రాసి కెరీర్ నాశనం చేయొద్దు అన్నాడు. తన రిటైర్మెంట్ గురించి వచ్చిన వార్త స్క్రీన్‌షాట్‌ను మహ్మద్ షమీ షేర్ చేస్తూ ఇలా రాసుకొచ్చాడు. "చాలా అద్భుతం మహారాజా, మీ ఉద్యోగం రోజులను లెక్కించుకోండి. రిటైర్మెంట్‌కు ఇంకా ఎంత సమయం ఉంది. ఆ తర్వాత మా గురించి ఆలోచించండి. మీలాంటి వారు నా కెరీర్ నాశనం చేశారు. కొంచెం మంచి విషయాలు ప్రజలకు చెప్పండి. సారీ.. నేటి అత్యంత చెత్త కథనం." అని షమీ పేర్కొన్నాడు. ఐపీఎల్ తాజా సీజన్ జూన్ 3న ముగుస్తుంది. కొంచెం గ్యాప్ తీసుకుని భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఇటీవల రోహిత్ శర్మ రిటైర్మెంట్ తర్వాత బీసీసీఐ కొత్త కెప్టెన్‌ను ప్రకటించలేదు. రేసులో శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. రోహిత్, కోహ్లీల రిటైర్మెంట్ తో జట్టు సమీకరణాలు మారిపోతున్నాయి. అయితే గిల్ పేరును కెప్టెన్‌గా ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ టెస్ట్ సిరీస్ కు మహ్మద్ షమీ సెలెక్ట్ అవుతాడని అంతా భావిస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



# ఇలాంటి వారిని సమాజంలోనికి అనుమతి ఇస్తారా? : జాన్వీ కపూర్

సమాజంలో జరుగుతున్న విషయాలపై అప్పటికప్పుడు నటి జాన్వీకపూర్ సామాజిక మాధ్యమాల్లో స్పందిస్తారు. తాజాగా రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంపై తన ఇన్‌స్టాగ్రామ్ లో పోస్టు చేశారు. మద్యం మత్తులో ఓ మహిళ కారు నడిపి బాలిక ప్రాణాలు తీసిన ఘటనపై జాన్వీ ఘాటుగా స్పందించారు. చట్టాలను ఎందుకు గౌరవించడంలేదని, కనీసం అవగాహనం లేకుండా ఎందుకు ప్రవర్తిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. మద్యం తాగి వాహనాలు నడపడంతో ఇతరుల ప్రాణాలు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన వీడియో చూసిన వెంటనే ఆమె దిగ్భ్రాంతికి లోనయ్యారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమాజంలో ఎవరినైనా అనుమతి ఇస్తారా? అని మండిపడ్డారు. మద్యం కారణంగా ఎంతో మంది ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని, మరెంతో మంది గాయాల పాలవుతున్నారని తెలియజేశారు.టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్‌లో జాన్వీ కపూర్ నటిస్తున్నారు. ఆమె నటించిన పరమ్ సుందరి విడుదలకు సిద్ధంగా ఉంది. పెద్ది సినిమాలో రామ్ చరణ్‌కు తోడుగా జాన్వీ కపూర్ నటిస్తున్నారు. సన్నీ సంస్కారి కీ తులసీ కుమారి అనే సినిమాలో కూడా నటిస్తున్నారు.

# ప్రాధాన్యం ఉన్న పాత్రల కోసం చూస్తున్న నివేదా

కథలో తన ప్రాధాన్యత ఉంటేనే సినిమా చేస్తోంది మలయాళ కుట్టీ నివేదా థామస్. తెలుగులో చేసినవీ తక్కువ సినిమాలే అయినా గుర్తించిపోయే రోల్స్ చేసింది. నాని జెంటిల్ మెన్‌తో కెరీర్ స్టార్ట్ చేసిన నివేదా నిన్నుకోరి, జై లవకుశతో హ్యాట్రిక్ హిట్ అందుకుని టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయ్యింది. గ్లామర్ పాత్రలకు నో చెబుతూ కథ నచ్చితేనే ప్రాజెక్ట్ యాక్సెప్ట్ చేస్తూ యునిక్ ఐడెంటిటీ-ని సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, నాని లాంటి స్టార్లతో జోడీ కట్టింది నివేదా థామస్. కానీ శాకినీ డాకిని తర్వాత ఆచితూచి సినిమాలు చేస్తోంది. లాస్ట్ ఇయర్ 35 చిన్న కథ కాదు అంటూ ఓ సగటు మహిళ పాత్రలో మెస్మరైజ్ చేసేసింది బ్యూటీ. ఇద్దరు పిల్లలు తల్లిగా డీ గ్లామర్ పాత్రల్లో మెరిసింది. ఈ సినిమా వచ్చి దాదాపు 8 నెలలు కావొస్తున్నా కొత్త మూవీ ఎనౌన్స్ చేయలేదు. అయితే విజయ్ సేతుపతితో టాలీవుడ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఓ మూవీని ఎ÷-లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ క్యారెక్టర్ కోసంఈ కేరళ కుట్టీ-ని తీసుకున్నారని వార్తలు వచ్చాయి. కానీ అదేం లేదని పూరి టీ-ం క్లారిటీ- ఇచ్చింది. సో ప్రస్తుతం నివేదా చేతిలో సినిమాలేవీ లేవనే చెప్పాలి. ఒకప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసి ఇప్పుడు ఒక్క సినిమా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఇదిలా ఉం-టె- 35 సినిమా కోసం బరువు పెరిగిన నివేదా ప్రస్తుతం బరువు తగ్గే పనిలో ఉంది అందుకే సినిమాలు చేయట్లేదు అనే టాక్ కూడా వినిపిస్తోంది.



# కన్నప్ప టీమ్‌కి సారీ చెప్పిన శ్రీవిష్ణు..



కన్నప్ప టీమ్‌కి టాలీవుడ్ యువ నటుడు శ్రీవిష్ణు క్షమాపణలు చెప్పారు. ఇటీవలే విడుదలైన తన కొత్త సినిమా సింగిల్ టీజర్ లో ప్రస్తుత ట్రెండ్ ని అనుసరిస్తూ శ్రీవిష్ణు చేసిన కొన్ని సంభాషణలు వివాదాస్పదం కావడంతో టీమ్ స్పందించింది. ముఖ్యంగా కన్నప్పలోని శివయ్యా డైలాగును వాడటం, వీడియో చివర్లో మంచు కురిసిపోయిందంటూ పలికిన పదాలు విష్ణుని హర్ట్ చేసినట్టుగా ఉన్నాయని వార్తలు వచ్చాయి. దానికి శ్రీవిష్ణు వీడియో రూపంలో క్షమాపణ చెప్పారు. తమకు ఎలాంటి దురుద్దేశాలు లేవని, కానీ కన్నప్ప టీమ్ హర్ట్ అయిందని తెలిసి మీ ముందుకు వచ్చామన్నారు. ఏవైతే ఇబ్బంది కలిగించాయో ఆ సీన్లను తొలగించినట్లు చెప్పారు. అలాగే సినిమాలో కూడా వాటిని తీసేయడం జరుగుతుందని చెప్పి, ఈ వివాదానికి శ్రీవిష్ణు శుభం పలికారు. ప్రధానంగా ఈ చిత్రంలో సోషల్ మీడియా ట్రెండింగ్ టాపిక్స్, వేరే హీరోల చిత్రాల్లోని పలు సీన్స్‌ను రిఫరెన్స్‌గా తీసుకున్నట్లు ఈ సందర్భంగా హీరో వెల్లడించారు. ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే తమను క్షమించాలని కోరారు. ఇకపై ఇలాంటివి జరగకుండా చూసుకుంటామన్నారు.

# ఒకే ఫ్రేమ్‌లో దిగ్గజ లెజెండ్స్

అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం %-%వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను ముంబయిలో నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం మే 1 నుంచి 4 వరకు ముంబయి అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఇండియన్ సినిమాల గురించి మాత్రమే కాదు. ఓటీటీలు, కామిక్స్, డిజిటల్ మీడియా, యానిమేషన్, వీఎఫ్ ఎక్స్ ఇలా సినీ పరిశ్రమకు సంబంధించిన ఎన్నో విషయాలపై చర్చించనున్నారు.కేంద్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భారతీయ చలన చిత్ర దిగ్గజాలు పాల్గొన్నారు. ఇక ఈ కార్యక్రమాన్ని గురువారం ప్రధాని నరేంద్ర మోదీప్రారంభించారు. మారుతున్న సాంకేతికత నుంచి యంగ్ జనరేషన్‌ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఎంతో ఉందన్నారు. ఇదిలా ఉంటే ఈ కార్యక్రమంలో ఓ అరుదైనసన్నివేశం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రజనీకాంత్, చిరంజీవి, మోహన్‌లాల్ ముంబయికి వెళ్లిన విషయం తెలిసిందే. ఉత్తరాదికి చెందిన నటీనటులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఒకనాటి డ్రీమ్ గర్ల్, రాజకీయ నేత



హేమామాలిని, మిథున్ చక్రవర్తి, అక్షయ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం వేవ్స్ వేడుక జరుగుతున్న సమయంలో మోహనల్ లాల్, రజనీకాంత్, హేమామాలిని, చిరంజీవి, అక్షయ్ కుమార్, మిథున్ చక్రవర్తి ఒకే దగ్గర కలిసి ఫొటొలకు పోజులిచ్చారు. ఈ లెజెండ్స్ అరుదైన కలయికకు సంబంధించిన ఫొటోలని మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు.

# హిట్ యూనివర్స్‌లోకి కార్తీ..?




శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందిన 'హిట్' సినిమాల యూనివర్స్‌కి తెలుగు రాష్ట్రాల్లో మంచి క్రేజ్ ఉంది. ఈ యూనివర్స్‌లో గతంలో వచ్చిన రెండు భాగాలు సూపర్ హిట్ కాగా.. గురువారం విడుదలైన హిట్-3 కూడా మంచి సక్సెస్ టాక్‌ని సంపాదించుకుంది. తొలి భాగంలో విశ్వక్‌సేన్, రెండో భాగంలో అడవి శేష్, మూడో భాగంలో నాని హీరోలుగా నటించారు. వాల్‌పోస్టర్ సినిమా బ్యానర్‌పై నాని ఈ సినిమాలను నిర్మిస్తున్నారు.అయితే ఇప్పుడు 'హిట్-4' గురించి ఓ ఆసక్తికర అంశం వెలుగులోకి వచ్చింది. ఎప్పటి నుంచో హిట్ ఫ్రాంచైజీలో కార్తీ హీరోగా నటిస్తారని టాక్ వస్తోంది. ఇప్పుడు ఈ వార్తలకు ఓ విషయం మరింత బలాన్ని అందించింది. హిట్-3 సినిమా క్లైమాక్స్‌లో కార్తీ రత్నవేల్ పాండియన్ అనే పోలీస్ అధికారి పాత్రలో కనిపించారు. 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అని గురజాడ చెప్పిన కవిత్వాన్ని చెబుతూ.. తనదైన స్టైల్‌లో ఎంట్రీ ఇచ్చారు.

# నితిన్ ఎల్లమ్మలో ప్రియదర్శి?

లవర్ బోయ్ నితిన్ చేసిన రాబిన్ హుడ్ సినిమా ఎన్నో అంచనాలతో వచ్చింది. వెంకీ కుడుముల మీద ఉన్న నమ్మకంతో నితిన్ ఈ మూవీ చేశాడు. ఆల్రెడీ ఈ ఇద్దరు కలిసి ఇదివరకు భీష్మ సినిమా చేసి హిట్ కొట్టారు. మరోసారి ఆ హిట్ సెంటిమెంట్ రిపీట్ అవుతుందని అనుకోగా అది కాస్త నిరాశ మిగిల్చింది. నితిన్ రాబిన్ హుడ్ రిజల్ట్ తో చాలా డిజప్పాయింట్ అయ్యాడు. ఇక నెక్స్ట్ చేయబోతున్న సినిమాల మీద పూర్తి ఫోకస్ చేస్తున్నాడు. నితిన్ నెక్స్ట్ సినిమా తమ్ముడు. వేణు శ్రీరామ్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను దిల్ రాజు నిర్మిస్తున్నారు. దిల్ రాజు కాంపౌండ్ అది కూడా వేణు శ్రీరామ్ డైరెక్షన్ అంటే మినిమం గ్యారెంటీ అన్నట్టే లెక్క. అదీగాక ఈ సినిమా సిస్టర్ సెంటిమెంట్ తో వస్తుంది. ఒకప్పటి హీరోయిన్ లయ ఆఫ్టర్ లాంగ్ టైం మళ్లీ రీ ఎంట్రీ ఇస్తుంది. సో లయ ఫ్యాన్స్ కూడా ఈ సినిమా చూసే ఛాన్స్ ఉంటుంది. తమ్ముడు సినిమాలో సెంటిమెంట్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని తెలుస్తుంది. ముఖ్యంగా పతాక సన్నివేశాలు సూపర్ అనిపించేస్తాయని అంటున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమా తర్వాత నితిన్ ఎల్లమ్మ సినిమా చేస్తున్నాడు.

ఎల్లమ్మ సినిమాను బలగం ఫేమ్ వేణు యెల్దండి డైరెక్ట్ చేస్తున్నాడు. బలగం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న వేణు యెల్దండి ఎల్లమ్మ అంటూ మరో అద్భుతమైన కథతో వస్తున్నాడు. ఈ సినిమా కూడా సంథింగ్ స్పెషల్ గా ఉండేలా ఉందని టాక్. ఐతే ఈ సినిమాలో బలగం సెంటిమెంట్ ని కొనసాగించేలా అందులో లీడ్ రోల్ చేసిన ప్రియదర్శిని కూడా ఎల్లమ్మలో పెడుతున్నాడని టాక్. నితిన్ ఎల్లమ్మలో ప్రియదర్శి ఒక ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాడని తెలుస్తుంది. అది సినిమాను టర్న్ చేసే పాత్ర అని టాక్. ఆల్రెడీ నితిన్ కూడా ఎల్లమ్మ కథ అద్భుతంగా వచ్చిందని. అందులో తాను



ఎంత గొప్పగా నటిస్తే అంత పేరు వస్తుందని చెప్పుకొచ్చాడు. వేణు కూడా ఎల్లమ్మ సినిమాను అంచనాలను మించి తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్నాడు. ఎల్లమ్మ టైటిల్ రోల్ లో మహానటి కీర్తి సురేష్ ని సెలెక్ట్ చేసినట్టు తెలుస్తుంది. ఎల్లమ్మ సినిమాతో మరోసారి వేణు తన డైరెక్షన్ మ్యాజిక్ చేయాలని చూస్తున్నాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861